తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
22 మే 2026
సంపుటి 03
సంచిక 222
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com




- ఉద్యోగాల కోసం నగరాలకు వెళ్తున్న యువతలో పెరుగుతున్న ఒంటరితనం
- పని ఒత్తిడి, దూరమైన బంధాలు, మారుతున్న జీవనశైలి
- చెడు అలవాట్ల బారిన పడి దారి తప్పుతున్న జీవితాలు

డెస్క్, మే 21 ఒకప్పుడు నగరాలు అంటే అవకాశాల నిలయాలు, కలలను నిజం చేసుకునే ప్రదేశాలుగా భావించేవారు. ఇప్పటికీ అదే ఆశతో వేలాది మంది యువత చదువులు, ఉద్యోగాల కోసం స్వగ్రామాలను వదిలి నగరాలకు వస్తున్నారు. మెరుగైన భవిష్యత్తు కోసం మొదలైన ఈ ప్రయాణం కొందరికి విజయాన్ని అందిస్తుంటే, మరికొందరిని ఒంటరితనం అనే కనిపించని సమస్య వైపు నెడుతోంది. ఉద్యోగాల కోసం నగరాలకు వచ్చిన యువతలో చాలా మంది కుటుంబాలకు దూరంగా ఒంటరిగా జీవిస్తున్నారు. ఒక గది, ఒక ఉద్యోగం, ఉదయం నుంచి రాత్రి వరకు పని, మళ్లీ

మిగతా 2వ పేజిలో..

# కార్మికులకు గుడ్ న్యూస్

- కనీస వేతనాల్లో భారీ పెంపు
- జూన్ ఒకటి నుంచి అమలు
- కోటి మందికిపైగా కార్మికులకు లాభం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, మే 21 తెలంగాణ రాష్ట్రంలోని కోటి పదకొండు లక్షల మంది కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కార్మికుల కనీస వేతనాలను పెంచుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. పెంచిన కనీస వేతనాలు జూన్ ఒకటి నుంచి అమలులోకి రానున్నట్లు వెల్లడించారు. కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కార్మిక ఉపాధి శిక్షణ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న అత్యంత కీలక నిర్ణయాల్లో ఇదొకటిగా పేర్కొన్నారు. రాష్ట్రంలోని కార్మికులను నైపుణ్యాల ఆధారంగా నాలుగు విభాగాలుగా వర్గీకరించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. నైపుణ్యం లేని కార్మికులు, అర్ధనైపుణ్యం కలిగిన కార్మికులు, నైపుణ్యం కలిగిన కార్మికులు, అత్యంత నైపుణ్యం కలిగిన కార్మికులు అనే నాలుగు విభాగాలుగా విభజించి వేతనాలు నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే గతంలో ఉన్న రెండు ప్రాంతాల విధానాన్ని మార్చి ఇప్పుడు మూడు ప్రాంతాలుగా విభజించినట్లు వివరించారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుని కొత్త

మిగతా 2వ పేజిలో..


# మోదీకి అగ్రికోలా పురస్కారం వరం

- రైతు సంక్షేమానికి ప్రత్యేక ప్రశంసలు
- వ్యవసాయ రంగ సేవలకు అంతర్జాతీయ గుర్తింపు
- భారత్‌కు దక్కిన మరో గౌరవం



న్యూఢిల్లీ, మే 21: ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ గౌరవం దక్కింది. దేశ ఆహార భద్రత, స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ 'అగ్రికోలా' పురస్కారాన్ని ప్రదానం చేశారు. ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు వెల్లడైంది. వ్యవసాయ రంగంలో దీర్ఘకాలిక అభివృద్ధి, రైతుల ఆదాయ వృద్ధి, ఆహార భద్రతకు సంబంధించిన విధానాల అమలులో మోదీ చూపిన కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం అందించినట్లు సమాచారం. దేశంలో వ్యవసాయ రంగాన్ని ఆధునికీకరించే దిశగా పలు కార్యక్రమాలు చేపట్టినందుకు అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు లభిస్తున్నాయి. రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం

మిగతా 2వ పేజిలో..



# ఎబోలా అలర్ట్‌తో ఢిల్లీ అప్రమత్తం

- విమానాశ్రయంలో ఆరోగ్య హెచ్చరికలు జారీ
- ప్రయాణికులకు ప్రత్యేక సూచనలు విడుదల
- ఆఫ్రికా దేశాలపై పెరిగిన నిఘా

న్యూఢిల్లీ, మే 21 : ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం అప్రమత్తమైంది. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వస్తున్న లేదా ఆయా దేశాల మీదుగా ప్రయాణిస్తున్న ప్రయాణికుల కోసం ప్రత్యేక ఆరోగ్య సూచనలు జారీ చేసింది. వ్యాధి లక్షణాలు కనిపించిన వారు వెంటనే విమానాశ్రయంలోని ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలని స్పష్టం

మిగతా 2వ పేజిలో..

# ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

- కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక
- పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు



కాళేశ్వరం,మే21 సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను

మిగతా 2వ పేజిలో..




- కస్టమర్ల హక్కుల రక్షణకు ఆర్బీఐ కీలక నిర్ణయం
- రుణగ్రహీతలకు ఊరట.. బ్యాంకులకు ఆర్బీఐ కఠిన హెచ్చరిక
- మొబైల్ బ్లాక్‌లు, బెదిరింపులపై కొత్త నిబంధనలు

ముంబై, మే 21 రుణ వసూళ్ల పేరుతో కస్టమర్లను వేధిస్తున్న బ్యాంకులు, బ్యాంకేతర ఆర్థిక సంస్థలపై భారతీయ రిజర్వు బ్యాంకు కఠిన వైఖరి అవలంబించింది. రుణాల వసూళ్ల ప్రక్రియలో అనుసరించాల్సిన కొత్త నిబంధనలను ప్రతిపాదిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రుణగ్రహీతల హక్కులకు రక్షణ కల్పించేలా కొత్త మార్గదర్శకాలను రూపొందించింది. లోన్ చెల్లింపులు ఆలస్యం అయ్యాయని కస్టమర్ల మొబైల్ ఫోన్‌లను పూర్తిగా బ్లాక్ చేయడం, ఫీచర్లు నిలిపివేయడం వంటి చర్యలను బ్యాంకులు చేపట్టరాదని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఫోన్ కొనుగోలుకు ప్రత్యేకంగా రుణం తీసుకున్న సందర్భాల్లో మాత్రమే కొన్ని

మిగతా 2వ పేజిలో..

# రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి

- సాంకేతిక విప్లవానికి మార్గదర్శి రాజీవ్ గాంధీ
- రాజీవ్ గాంధీకి సీఎం ఘన నివాళులు
- మహిళా రిజర్వేషన్లపై కీలక విజ్ఞప్తి



హైదరాబాద్, మే 21 మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, దేశ అభివృద్ధిలో రాజీవ్ గాంధీ చేసిన సేవలను విస్తృతంగా గుర్తుచేశారు. రాజీవ్ గాంధీ దేశ రాజకీయాల్లో యువ నాయకత్వానికి ప్రతీకగా నిలిచారని ముఖ్యమంత్రి అన్నారు. దేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లడంలో ఆయన ఆలోచనలు ఎంతో దూరదృష్టితో కూడుకున్నవని వివరించారు. ముఖ్యంగా ఇరవై ఒకటో శతాబ్దంలో దేశం సాంకేతిక రంగంలో ముందుకు వెళ్లేలా ఆయన వేసిన పునాదులు నేటికీ దేశ ప్రగతికి ఉపయోగ పడుతున్నా యని చెప్పారు. దేశ యువత భవిష్యత్తును ముందుగానే అంచనా వేసి కంప్యూటర్ సాంకేతికతను ప్రోత్సహించారని కొనియాడారు.
దేశంలో కంప్యూటర్ రంగాన్ని ప్రోత్సహించడం, సమాచార సాంకేతిక విప్లవానికి దారి వేయడం, టెలికాం రంగాన్ని విస్తరించడం వంటి అనేక కీలక నిర్ణయాలు రాజీవ్ గాంధీ పాలనలోనే

మిగతా 2వ పేజిలో..

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
శుక్రవారం, 22 మే , 2026
GENERAL NEWS


## లోన్ వసూళ్ల పేరుతో వేధింపులకు చెక్

అనుసరించాల్సిన కొత్త నిబంధనలను ప్రతిపాదిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రుణగ్రహీతల హక్కులకు రక్షణ కల్పించేలా కొత్త మార్గదర్శకాలను రూపొందించింది. లోన్ చెల్లింపులు ఆలస్యం అయ్యాయని కస్టమర్ల మొబైల్ ఫోన్‌లను పూర్తిగా బ్లాక్ చేయడం, ఫీచర్లు నిలిపివేయడం వంటి చర్యలను బ్యాంకులు చేపట్టరాదని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఫోన్ కొనుగోలుకు ప్రత్యేకంగా రుణం తీసుకున్న సందర్భాల్లో మాత్రమే కొన్ని షరతుల ఆధారంగా పరిమిత చర్యలకు అనుమతి ఉంటుందని తెలిపింది.

అది కూడా బకాయి తొంభై రోజులు దాటిన తర్వాత, ముందుగా నోటీసులు ఇచ్చి స్పందన రాకపోతేనే చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అయినప్పటికీ అత్యవసర సేవలు, వచ్చే కాల్స్, అంతర్జాల సేవలను నిలిపివేయకూడదని ప్రతిపాదించింది. రుణగ్రహీత బకాయి చెల్లించిన వెంటనే గంటలోపు ఫోన్‌పై ఉన్న ఆంక్షలు తొలగించాలని ఆదేశించింది. ఆలస్యం జరిగితే గంటకు రెండువందల యాభై రూపాయల చొప్పున బ్యాంకులు పరిహారం చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది.

అలాగే రుణ వసూళ్లలో బెదిరింపులు, అసభ్య ప్రవర్తన, వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు పూర్తిగా నిషేధించాలని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఉద్యోగులు, రికవరీ ఏజెంట్ల ప్రతి సంభాషణకు రికార్డులు నిర్వహించాలని కూడా సూచించింది. ఈ ప్రతిపాదనలపై ప్రజల అభిప్రాయాలను ఈ నెలాఖరు వరకు స్వీకరించనున్నారు. అనంతరం అక్టోబర్ నుంచి అమల్లోకి తీసుకురావాలని ఆర్బీఐ యోచిస్తోంది. రుణగ్రహీతల భద్రత, గౌరవాన్ని కాపాడేందుకు ఇది కీలక నిర్ణయంగా మారనుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఎబోలా అలర్ట్‌తో ఢిల్లీ అప్రమత్తం



చేసింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆరోగ్య సేవల ప్రధాన విభాగం విడుదల చేసిన మార్గదర్శకాలను ఢిల్లీ విమానాశ్రయ అధికారులు సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ఆధారంగా కాంగో ప్రజాస్వామ్య గణతంత్ర దేశం, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలను అధిక ప్రమాద దేశాలుగా గుర్తించినట్లు తెలిపారు. ఈ దేశాల నుంచి వచ్చే ప్రయాణికుల్లో జ్వరం, వాంతులు, తీవ్రమైన నీరసం, విరేచనాలు, తలనొప్పి, కండరాల నొప్పులు, గొంతునొప్పి లేదా అసాధారణ రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తే వలస తనిఖీ ప్రక్రియ పూర్తికాకముందే ఆరోగ్య అధికారులను సంప్రదించాలని సూచించారు. ఎబోలా సోకినట్లు అనుమానిస్తున్న వ్యక్తులతో ప్రత్యక్ష సంబంధం ఉన్నవారు కూడా తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

భారత్‌కు వచ్చిన తర్వాత ఇరవై ఒకటి రోజులలోపు ఇలాంటి లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. తమ ప్రయాణ వివరాలను కూడా వైద్య సిబ్బందికి వెల్లడించాలని ఆరోగ్య శాఖ తెలిపింది. వైరస్ వ్యాప్తిని ప్రారంభ దశలోనే గుర్తించి అదుపులోకి తీసుకురావడమే ఈ చర్యల ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగో ప్రజాస్వామ్య గణతంత్ర దేశంలో ఎబోలా పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. ఇటీవల అక్కడ ఐదు వందలకు పైగా అనుమానిత కేసులు, వందకుపైగా అనుమానిత మరణాలు నమోదైనట్లు సమాచారం. వైరస్ వ్యాప్తి వేగంగా పెరుగుతుండటంతో పలు దేశాలు అప్రమత్త చర్యలు ప్రారంభించాయి.

ప్రయాణికుల భద్రత దృష్ట్యా అన్ని ఆరోగ్య తనిఖీలకు సహకరించాలని ఢిల్లీ విమానాశ్రయం విజ్ఞప్తి చేసింది. అప్రమత్తత, ముందస్తు జాగ్రత్తల ద్వారానే వైరస్ వ్యాప్తిని అడ్డుకోవచ్చని అధికారులు సూచిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆరోగ్య సవాళ్ల నేపథ్యంలో భారత ఆరోగ్య వ్యవస్థ కూడా జాగ్రత్త చర్యలను మరింత వేగవంతం చేస్తోంది.

## మోదీకి అగ్రికోలా పురస్కారం వరం




పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని అధికారులు పేర్కొంటున్నారు. వ్యవసాయ ఉత్పత్తి పెంపు, నీటి వనరుల సమర్థ వినియోగం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాల్లో తీసుకున్న నిర్ణయాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ అందించే ఈ గౌరవం వ్యవసాయ రంగంలో విశేష సేవలు అందించిన నాయకులకు ప్రదానం చేస్తారు. ఆహార భద్రత, పేదరిక నిర్మూలన, రైతు సంక్షేమానికి కృషి చేసిన వ్యక్తులను ఈ పురస్కారానికి ఎంపిక చేస్తుంటారు. ఈ పురస్కారం కేవలం ఒక వ్యక్తికి మాత్రమే కాకుండా దేశ ప్రగతికి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు. దేశ వ్యవసాయ రంగం అంతర్జాతీయ వేదికలపై గుర్తింపు పొందుతున్న సంకేతంగా దీనిని విశ్లేషిస్తున్నారు. నూట నలభై కోట్ల మంది భారతీయులకు ఈ గౌరవం గర్వకారణమని రాజకీయ, సామాజిక వర్గాలు పేర్కొంటున్నాయి. దేశ వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందేందుకు ఇటువంటి గుర్తింపులు ప్రేరణగా నిలుస్తాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## కార్మికులకు గుడ్ న్యూస్

వేతన విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నైపుణ్యం లేని కార్మికుల కనీస వేతనం పన్నెండు వేల ఏడు వందల యాభై రూపాయల నుంచి పదహారు వేల రూపాయలకు పెంచినట్లు తెలిపారు. అర్ధనైపుణ్యం కలిగిన కార్మికుల వేతనం పదమూడు వేల ఐదు వందల తొంభై రెండు రూపాయల నుంచి పదిహేడు వేల రూపాయలకు పెరిగిందన్నారు. నైపుణ్యం కలిగిన కార్మికులకు పదెనిమిది వేల ఐదు వందల రూపాయలు, అత్యంత నైపుణ్యం కలిగిన కార్మికులకు ఇరవై వేల రూపాయల వరకు వేతనాలను పెంచినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిత్యావసరాల ధరలు, ఇంటి అద్దెలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా కోటి పదకొండు లక్షల మంది కార్మికులు నేరుగా లబ్ధి పొందనున్నారని పేర్కొన్నారు. విదేశాలకు వెళ్లే నైపుణ్యం కలిగిన కార్మికులకు ప్రత్యేక శిక్షణ అందించేందుకు కూడా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యంగా గల్ఫ్, పశ్చిమాసియా దేశాలకు వెళ్లే వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కార్మికులు మధ్యవర్తుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే విదేశాల్లో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల పరిహారం అందిస్తున్నామని గుర్తుచేశారు.

## రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి

ప్రారంభమయ్యాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అప్పట్లో కంప్యూటర్లను వ్యతిరేకించిన వారు ఉన్నప్పటికీ, భవిష్యత్తు అవసరాలను అర్థం చేసుకొని దేశాన్ని ఆధునిక ప్రపంచానికి దగ్గర చేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. యువతను సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేయడమే కాకుండా, దేశ పాలనలో మహిళలకు కూడా కీలక స్థానం కల్పించాలనే ఆలోచన రాజీవ్ గాంధీకి ఉండేదని ముఖ్యమంత్రి తెలిపారు. దేశాభివృద్ధిలో మహిళల పాత్ర పెరిగితేనే సమాజం పురోగమిస్తుందని ఆయన నమ్మారని చెప్పారు. అందుకే స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు.

స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా దేశవ్యాప్తంగా వేలాది మహిళలు రాజకీయాల్లోకి వచ్చారని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మహిళలకు అవకాశాలు కల్పించడంలో రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకంగా నిలిచాయని తెలిపారు. మహిళల భాగస్వామ్యం లేకుండా దేశ పురోగతి సాధ్యం కాదని ఆయన భావించారని అన్నారు. లోక్‌సభ, శాసనసభల్లో మహిళా రిజర్వేషన్ల అంశంపై కూడా ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశానికి సంబంధించి ఎలాంటి చిక్కుముడులు లేకుండా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి బిల్లును మరోసారి ప్రవేశపెట్టాలని ప్రధానమంత్రిని కోరారు. మహిళలకు మరింత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం కాలానుగుణ అవసరమని అభిప్రాయపడ్డారు.

తెలంగాణ రాష్ట్రంతో ఇందిరా గాంధీ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని కూడా రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి తీసుకున్న ఆ నిర్ణయం రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని వివరించారు. రాజీవ్ గాంధీ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్తు, మహిళా సాధికారత లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం



ప్రారంభించారు. వీరంతా తొలుత పుష్కరస్నానం ఆచరించి ప్రారంభంచారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహి స్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహిణిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ. కాగా, తెలంగాణలో తొలిసారి అంత్య పుష్కరాలకు సైతం ప్రాధాన్యమిచ్చి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం విశేషం.

## నగరాల వెలుగుల్లో... ఒంటరి జీవితాల చీకట్లు

అదే దినచర్య. బయటికి చూస్తే బిజీ జీవితంలా కనిపించినా, లోపల మాత్రం మానసికంగా ఖాళీ పెరుగుతోందని నిపుణులు చెబుతున్నారు. తమ మనసులోని విషయాలు పంచుకునే వ్యక్తులు లేక చాలామంది నిశ్శబ్దంగా బాధను భరిస్తున్నారని అంటున్నారు.నగర జీవితం వేగంగా సాగుతుంది. ఉదయం ఉద్యోగానికి వెళ్లి రాత్రి అలసిపోయి తిరిగి వచ్చే జీవనశైలి చాలా మందిలో వ్యక్తిగత జీవితాన్ని పూర్తిగా దూరం చేస్తోంది. స్నేహితులు ఉన్నా సమయం ఉండడం లేదు. కుటుంబ సభ్యులు ఉన్నా దూరంలో ఉంటున్నారు. ఈ పరిస్థితి క్రమంగా ఒంటరితనాన్ని పెంచుతోందని మానసిక ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పని ఒత్తిడి కూడా యువత జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. లక్ష్యాలు, గడువులు, పోటీ, ఉద్యోగ భయం వంటి అంశాలు ఒత్తిడిని పెంచుతున్నాయి. ఆ ఒత్తిడిని తగ్గించుకోవడానికి కొందరు తాత్కాలిక మార్గాల కోసం వెళ్తున్నారు. రాత్రిళ్లు నిద్రలేకపోవడం, బయట ఆహారంపై ఆధారపడటం, మద్యపానం, ధూమపానం వంటి అలవాట్ల వైపు మళ్లుతున్న ఘటనలు పెరుగుతున్నాయని పరిశీలనలు సూచిస్తున్నాయి.

మొదట సరదాగా మొదలైన కొన్ని అలవాట్లు తర్వాత జీవితాన్ని ప్రభావితం చేసే స్థాయికి చేరుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒత్తిడి నుంచి బయటపడాలని తీసుకున్న నిర్ణయాలు కొన్నిసార్లు ఆరోగ్యాన్ని, ఆర్థిక పరిస్థితిని, వ్యక్తిగత సంబంధాలను దెబ్బతీస్తున్నాయి. కొందరు మానసికంగా మరింత ఒంటరిగా మారి జీవితంపై ఆసక్తి కోల్పోతున్న సందర్భాలు కూడా కనిపిస్తున్నాయి. నగరాల్లో అవకాశాలు పెరుగుతున్న కొద్దీ మానవ సంబంధాలు తగ్గిపోతున్నాయా అనే ప్రశ్న ఇప్పుడు వినిపిస్తోంది. జీవితం కోసం నగరాలకు వచ్చిన యువత జీవితం నుంచి దూరమవకుండా ఉండాలంటే కుటుంబ బంధాలు, స్నేహాలు, ఆరోగ్యకరమైన అలవాట్లు కూడా అంతే ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. నగరాల వెలుగుల వెనుక కనిపించని ఈ ఒంటరితనాన్ని గుర్తించాల్సిన సమయం వచ్చిందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం

**రైతులు పిట్టల్లా రాలుతున్నా ధాన్యం కొనరా**

**ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడండి సిఎం గారు**

**23న జరిగే కేబినేట్ భేటీలో అయినా చర్చించండి**

**సిఎం రేవంత్‌కు కెటిఆర్ బహిరంగ లేఖ**

హైదరాబాద్,మే21పంట కొనుగోళ్ల సంక్షోభంపై ఎన్నాళ్లీ మొద్దునిద్ర ముఖ్యమంత్రి గారూ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేబినెట్ మీటింగ్‌లోనైనా కళ్లు తెరవండి అని హితవు పలికారు. రైతుల ప్రాణాలు పోతున్నా.. పంటలు కొనరా..? కొనుగోలు కేంద్రాల్లో కుప్పకూలుతున్నా కనికరించరా అని మండిపడ్డారు. ధాన్యం తగలబెట్టుకుంటున్నా తండ్లాట తీర్చరా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.కొనుగోలు కేంద్రాల్లో ఈ మరణ మృదంగ మేంటని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేడు.. రాస్తారోకో జరగని రహదారి లేదని అన్నారు. ఇవాళ బూతులు తిడుతున్న రైతులే.. రేపు వాతలు పెడతారని హెచ్చరించారు. కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు రైతు చేతిలోనే కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. రైతుకు రక్షణగా కేసీఆర్ అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేళ్లుగా పాతరేసిన మీరు మీ చేతకానితనంతో అన్నదాత వెన్నువిరిచారు.ఇవాళ మీ అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయి. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే దిక్కులేక రెండునెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్థనాదాలు చేస్తున్నారు. చేతకాని మీ సర్కారు నిర్వాకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన చూసినా ఈరోజు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా మీ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు. 70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో మీకున్న శ్రద్ధలో ఒక్క శాతం రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. మీ కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీకి మూటలు మోయడం తప్ప రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనాలన్న సోయి మాత్రం మీలో కనిపించడం లేదు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద దాదాపు పదిమంది రైతులు వడదెబ్బకు తోడు సర్కారు చేసిన ద్రోహానికి తమ నిండు ప్రాణాలు కోల్పోయారు. ధాన్యం కుప్పలు మీ అసమర్థతకు ప్రత్యక్ష సాక్ష్యాలు. విలువైన భూములను తెగనమ్మి వేలకోట్లు దోచుకోవాలన్న ఉత్సాహం తప్ప రైతుల పంటలను కొనాలన్న ధ్యాస మీలో ఏమాత్రం కనిపించడం లేదు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా అనేక జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రోజుకు కనీసం ఒక్కటంటే ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదు. చివరికి గన్నీ బ్యాగు కోసం రైతులే 50 రూపాయల చొప్పున డిపాజిట్ చేసే దుస్థితి తెచ్చినందుకు మీరు, మీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి.అన్నదాతలు అడుగడుగునా పడిగాపులు పడుతుంటే వాటిని వదిలేసి, పర్యాటక వారోత్సవాలు నిర్వహించాలన్న మీ సర్కారుకు ప్రాధాన్యతలే కాదు, చివరికి పోయి కూడా లేదని తేలిపోయింది.కేసీఆర్ హయాంలో మూడు నెల ముందు నుంచే పంటల కొనుగోలు ప్రణాళికలను పకడ్బందీగా అమలుచేసే వారు. గన్నీ బ్యాగుల నుంచి మొదలుకుని రైతుల ఖాతాల్లో పంట డబ్బులు సకాలంలో జమ అయ్యేదాకా నిరంతర సమీక్షలతో పర్యవేక్షించేవారు. కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి తమ పంటను కాపాడుకునేందుకు చివరికి టార్పాలిన్లు కూడా సమకూర్చలేని మీ కాంగ్రెస్ సర్కారు ఉండి రైతులకు ఏం ప్రయోజనం అన్నారు.

60 రోజులు గడిచినా కొనుగోలు కేంద్రాల్లో కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు మరణశాసనం రాసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రమంతా రైతుల నిరసనలు హోరెత్తుతున్న ఈ తరుణంలో 23న నిర్వహించే కేబినెట్ సమావేశంలోనైనా లెంపలేసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టండని కెటిఆర్ తన లేఖలో కోరారు.

## బిజెపి, కాంగ్రెస్‌ల పాలన సాగుతోంది

**సర్ ప్రక్రియ పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**పార్టీ సభ్యత్వ నమోదులో బాజిరెడ్డి**

నిజామాబాద్,మే21 తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి పరిపాలన సాగిస్తున్నాయని ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం సభ్యత నమోదు సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్టీ నాయకులు సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఓటరు సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పరస్పరం స్నేహపూర్వకంగా ఉంటూ బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేసి కుటిల రాజకీయం చేస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, మాజీ జడ్పీ చైర్మన్ దాదాన్నగారి విట్టల్ రావు, మాజీ జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, తదితరులు పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
శుక్రవారం, 22 మే, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రజావాణి కార్యక్రమం

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : గురువారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రజావాణి కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో పలు సమస్యలపై విజ్ఞాపన పత్రాలు అందించేందుకు కొందరు వికలాంగులు రాగా వారికోసం స్వయంగా వారి వద్దకేవచ్చి దరఖాస్తులను నూతి సత్యనారాయణ గౌడ్ స్వీకరించారు. ఈ సందర్భంగా నూతి మాట్లాడుతూ ఈనాటి ప్రజావాణి కార్యక్రమంలో 20 దరఖాస్తులు అందాయని వాటిని త్వరలో పరిష్కరిస్తామని దరఖాస్తుదారులకు తెలిపారు. అదే విధంగా ఈ ప్రజావాణి కార్యక్రమం ప్రతి గురువారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుజిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారి అనిల్ కుమార్, దామా స్వరూప, ఇజ్జగాని శ్రీలత, బ్రహ్మారెడ్డి,ప్రతిభారెడ్డి,ఆరెంపుల రవి, ముక్రం అలీ ఖాన్,భవాని , కాపా సుధాకర్,గోవిందు శ్రీనివాస్,కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణి



**జఫర్గడ్ ప్రతినిధి, మే 21,(తరంగాలు)**: మండలం లోని తిమ్మంపేట గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఇంచార్జి సర్పంచ్ మండల రాకేష్,ఉప సర్పంచ్ తాళ్లపల్లి అనిత శ్రవణ్ మాట్లాడుతు జాతీయ ఉపాధి హామీ పథకం పేద ప్రజలకి కూలీలకి ఎంత ఉపయోగ పడుతున్నది అన్నారు. ఎండ తీవ్రత పట్ల జాగ్రత్త లు తీసుకోవాలని కూలీలకు ఒ ఆర్ స్ ప్యాకెట్లను పంపిణి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు అక్కినపల్లి సుభద్ర, పెండ్లి అనిల్,ఆశా వర్కర్లు మండల లలిత, గర్వందుల వనిత,పంచాయతీ కార్యదర్శి పరుశరాములు, ఫీల్డ్ అసిస్టెంట్ తుల్లా కుమార్, కూలీలు పాల్గొన్నారు.

# చిన్నారి అయాన్ ను ఆశీర్వదించిన సింగపురం ఇమ్మానియేల్ రాజ్



**స్టేషన్ ఘనపూర్ మే 21,(తరంగాలు)**: మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన యువ నాయకులు, వార్డు మెంబర్ సభ్యులు నాగబండి సంపత్, భార్గవిల కుమారుడు అయాన్ మొదటి పుట్టినరోజు సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిరా తనయుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ హాజరై బాబుని ఆశీర్వదించారు.వారితో పాటు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య , జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల మహేందర్ ,జనగామ జిల్లా కార్యదర్శిలు తాటికొండ సంపత్ కుమార్ ,చాగంటి మణీ ,మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు ,జిల్లా రాములు ,యూత్ నాయకులు నీలా రాకేష్ ,సందీప్ ,బిసి సెల్ నాయకులు కండ్లకోలు బాలరాజు ,చిల్పురు గుట్ట దేవస్థానం మాజీ డైరెక్టర్ ఉప్పర గణేష్ ,వెంకటేశ్వరపల్లి గ్రామ అధ్యక్షులు బట్టమేకల శివరాజ్ ,కర్రెలి రాజ్ కుమార్ , యూత్ నాయకులు సింగపురంప్రతిష్ , పార్ణంది ఆనంద్ ,రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి తెచ్చిన తిప్పలు తప్పిస్తాం

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, మంత్రి పొంగులేటి
- నాడు దొరల గడీల్లో బందీ అయిన భూ రికార్డులు
- నేడు పేదల చేతుల్లోకి పట్టాలు
- రాష్ట్రాన్ని రూ.8.18 లక్షల కోట్ల అప్పుల్లో ముంచినా.. సంక్షేమానికి వెనకడుగు వేయం



తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో : సత్తుపల్లి : గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, ధరణి పోర్టల్‌లోని లోపాల వల్ల పేదలు,రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాడు గడీల పెత్తనంలో బందీ అయిన భూ రికార్డులను విడిపించి,భూములపై పేదలకే సర్వాధికారాలు కల్పిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. గురువారం సత్తుపల్లి లోని ఎం ఆర్ గార్డెన్స్ లో స్థానిక శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో పెనుబల్లి,వేంసూరు, సత్తుపల్లి మండలాలకు సంబంధించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రజా దర్బార్ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి.. వందలాదిగా తరలివచ్చిన ప్రజల నుంచి స్వయంగా వినతులు స్వీకరించి, గత ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.నాడు కాగితాల మోసం,నేడు అకౌంట్లలోకి కాసులు ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు అడ్డగోలుగా రూ.8 లక్షల 18 వేల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. అప్పులు ఉన్నాయని నెపంతో మేము చేతులు ముడుచుకుని కూర్చోలేదు. ఉన్న వనరులతోనే పేదవాడికి భద్రత, భరోసా కల్పిస్తున్నాం. గత పాలకుల కాలంలో ఎన్నికలు రాగానే ఇందిరమ్మ ఇళ్ల పేరుతో బొమ్మలు చూపించి ఒట్టి కాగితాలకే పరిమితం చేశారు. కానీ మా ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదిలోనే రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇళ్లు మంజూరు చేసింది. ఇప్పటికే 1.25 లక్షల ఇళ్లు పూర్తి కాగా, జూన్ నాటికి మరో లక్ష ఇళ్లు సిద్ధమవుతాయి. వచ్చే జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీని ఘనంగా ప్రారంభిస్తున్నాం" అని ప్రకటించారు. హైదరాబాద్‌లో బటన్ నొక్కితే ఒక్క రూపాయి లంచం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే ప్రతి సోమవారం నిధులు జమ చేస్తున్నామన్నారు. ఇళ్లు కట్టుకునే పేదలకు ములకలపల్లి క్వారీ నుంచి నాణ్యమైన ఇసుకను ఉచితంగా అందిస్తామని చెప్పారు. గత పాలకుల హయాంలో నిరుద్యోగులను రోడ్డున పడేస్తే.. తమ ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్లలోనే 72,000 ఉద్యోగాలు భర్తీ చేశామని, త్వరలోనే మరో కొత్త కొలువుల ప్రకటన రాబోతుందని తెలిపారు.కాలపరిమితి లోగా భూముల కొలతలు పహానీల్లో పేర్లుసత్తుపల్లి పట్టణ పరిధిలోని 399 సర్వే నంబర్ అంశంతో పాటు, చుట్టుపక్కల 9 గ్రామాల్లో ఉన్న దాదాపు 6,500 ఎకరాల భూ సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. పేదపల్లి, నారాయణపురం పరిసరాల్లోని 5,500 ఎకరాల పైచిలుకు భూములను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో కొలతలు (సర్వే) చేపట్టి, స్వాధీనంలో ఉన్న అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, పహానీలలో వారి పేర్లు ఎక్కించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియ వేగంగా పూర్తి కావడానికి రైతులు, స్థానికులు అధికారులకు సహకరించాలని కోరారు. పాత ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన నిధుల బకాయిలు, ఇతర పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని, ఒకట్రెండు రోజుల్లోనే ఫలితాలు వస్తాయని చెప్పారు.అటవీ అడ్డంకులు వద్దు,రైతులకు పూర్తి రక్షణరుద్రాక్షపల్లి, కొకపాడు, తాళపెంట, రామచంద్రాపురం, వెంకటగిరి సహా సరిహద్దుల్లోని 10-12 గ్రామాల్లో నెలకొన్న అటవీ-రెవెన్యూ భూముల వివాదాలపై మంత్రి కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ వర్షాకాలం ప్రారంభం అయ్యేలోపే అటవీ సరిహద్దులను కొలిచి తేల్చాలి. మిగిలిన రెవెన్యూ భూమిలో తరతరాలుగా సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే" అని మంత్రి భరోసా ఇచ్చారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు పొందిన రైతులు సాగు కోసం బోర్లు వేసుకుంటుంటే అటవీ శాఖ అధికారులు ఎక్కడా అభ్యంతరాలు పెట్టవద్దని, జిల్లా అదనపు కలెక్టర్, ఉప కలెక్టర్లు ఈ వ్యవహారాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**జఫర్గడ్ ప్రతినిధి, మే 21,(తరంగాలు):** రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న తీవ్రమైన ఎండలు, వడగాలుల కారణంగా ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ యువజన కాంగ్రెస్ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తీగల నాగరాజ్ కోరారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లవద్దని సూచించారు.ప్రజలు ఎక్కువగా నీళ్లు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, ఓ ఆర్ యస్ వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని, కూల్ డ్రింక్స్, మద్యం వంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. లేత రంగు కాటన్ బట్టలు ధరించడం, టోపీ, గొడుగు, కళ్లద్దాలు ఉపయోగించడం మంచిదన్నారు.వడదెబ్బ లక్షణాలైన తలనొప్పి, వాంతులు, నీరసం, చర్మం పొడిబారడం, స్పృహ తప్పడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే 108కు సమాచారం ఇవ్వాలని లేదా దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు.పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు మరింత జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులను అప్రమత్తం చేస్తూ ఈ సమాచారాన్ని వాట్సాప్ గ్రూపులు మరియు సోషల్ మీడియా ద్వారా షేర్ చేసి అవగాహన కల్పించాలని తీగల నాగరాజ్ విజ్ఞప్తి చేశారు.

# రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన

- మండల కాంగ్రెస్ శ్రేణులు

**నర్సంపేట ప్రతినిధి, మే:21( తరంగాలు)**

భారతదేశ విప్లవ పితామహుడు, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఖానాపురం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, ఆత్మ డివిజన్ చైర్మన్ యడ్ల బిక్షం రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ శ్రేణులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, బిక్షం రెడ్డి మాట్లాడుతూ నేడు దేశం గర్వించే ఐటీ, టెలికాం రంగా విప్లవానికి ఆయనే అంకురార్పణ చేశారని, దేశ రాజకీయాల్లో యువత పాత్ర పెంచేందుకు ఓటు హక్కు వయోపరిమితిని 21 ఏళ్ల నుండి 18 ఏళ్లకు తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీ దేనని, గ్రామాలకు అధికారాలను బదిలీ చేస్తూ, పంచాయితీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యానికి నిజమైన అర్థం ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన బాటలో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, మండల నాయకులు వల్లే శ్రీను, దేవినేని వేణుగోపాలరావు, శివరాత్రి వెంకన్న, మర్రి ప్రభాకర్, జటంగి నాగరాజు, రావి సుధాకర్ రావు, వార్డ్ సభ్యుడు శాఖమూరి ముఖేష్ చౌదరి, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

- ఎమ్మెల్యే- దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట ప్రతినిధి, మే :21( తరంగాలు)**

నర్సంపేట నియోజకవర్గం నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత సమాచార విప్లవ పితామహుడు, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం అని పేర్కొన్నారు. దేశంలో సమాచార, సాంకేతిక రంగానికి బలమైన పునాదులు వేసి, యువతకు నూతన అవకాశాల దారులు తెరిచిన మహానేత రాజీవ్ గాంధీ అని తెలిపారు. కంప్యూటర్ విప్లవం, టెలి కమ్యూనికేషన్ రంగ అభివృద్ధి, పంచాయితీ రాజ్ వ్యవస్థ బలోపేతం వంటి కీలక సంస్కరణల ద్వారా భారతదేశాన్ని ఆధునిక యుగంలోకి తీసుకెళ్లిన నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. యువత శక్తిపై అపార విశ్వాసం ఉంచిన రాజీవ్ గాంధీ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని నమ్మారని గుర్తు చేశారు. 18 సంవత్సరాల యువతకు ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలో యువ శక్తికి ప్రాధాన్యం పెంచారని పేర్కొన్నారు. సాంకేతికతను గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లి, దేశ అభివృద్ధిని వేగవంతం చేయాలన్న రాజీవ్ గాంధీ ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం కూడా యువత అభివృద్ధి, డిజిటల్ పురోగతి, క్రీడలు మరియు ఉపాధి అవకాశాల కల్పనకు కట్టుబడి పనిచేస్తుందని, ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, పట్టణ పార్టీ అధ్యక్షుడు పంబి వంశీ, కౌన్సిలర్ లు, మహిళ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు ధోని కీర్తన, జిల్లా నాయకులు, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నర్సంపేట పట్టణ నాయకులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## డిజిటల్ పద్ధతిలో బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, మాజీ ఎమ్మెల్యే- పెద్ది సుదర్శన్ రెడ్డి

- నియోజకవర్గ సభ్యత్వ నమోదు కార్యక్రమ పరిశీలకులుగా మాజీ ఎమ్మెల్యే - ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి నియామకం



**నర్సంపేట ప్రతినిధి, మే :21( తరంగాలు)** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు, బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ మరియు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా బి.ఆర్.ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. అందులో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలో బిఆర్ ఎస్ పార్టీ డిజిటల్ ఆన్లైన్ పద్ధతిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరలో చేపట్టబోతున్నది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 283 బూత్ లకు గాను ప్రతి బూత్ కు ఇద్దరు చొప్పున ఇన్చార్జిలను నియమించి త్వరలో వారికి శిక్షణ కార్యక్రమాలు చేపట్టబోతున్నాం. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించుటకు గాను అన్ని మండలాల్లో మండల స్థాయి కోఆర్డినేషన్ కమిటీలను ఏర్పాటు, సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తున్నాం. కోఆర్డినేషన్ కమిటీ ద్వారా ఆన్లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం పర్యవేక్షించబడుతుంది. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి కార్యకర్త క్రియాశీలకంగా పాల్గొని విజయవంతం చేయాలని, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం అనంతరం అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలను, మండల కమిటీలను, జిల్లా కమిటీలను కూడా రాష్ట్ర పార్టీ ఏర్పాటు చేయబోతున్నది. నూతనంగా ఏర్పాటు చేయబోయే కమిటీలలో క్రియాశీలకంగా పనిచేసే కార్యకర్తలకు, యువతకు పెద్దపీట వేయనున్నట్లు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి: ఘన నివాళు లర్పించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు




**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మే.21,** తరంగాలు:నవ భారత నిర్మాత మాజీ ప్రధాని, భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో మార్కెట్ కార్యాలయంలో రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు గారు:- దేశంలో సమాచార సాంకేతిక రంగానికి బలమైన పునాదులు వేసి, యువతకు నూతన అవకాశాల తెరిచిన మహానేత రాజీవ్ గాంధీ అని తెలిపారు.కంప్యూటర్ విప్లవం, టెలికామ్యూనేషన్ రంగ అభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం వంటి కీలక సంస్కారణల ద్వారా భారతదేశాన్ని ఆధునిక యుగంలోకి తీసుకెళ్లిన నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని అన్నారు.18 సంవత్సరాల యువతకు ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలో యువశక్తికి ప్రాధాన్యం పెంచారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, అంబటి మహేందర్ రెడ్డి,బండారు దయాకర్,నీలం దుర్గేష్ ముదిరాజ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండి అయూబ్ ఖాన్,చింతకుంట్ల యాదగిరి,గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు,కొండ సురేష్,పోలేపల్లి వెంకట్ రెడ్డి, కౌన్సిలర్స్ ధారావత్ కిషోర్,వీరేష్ యాదవ్,గండి శ్రీనివాస్,చిలువేరు సమ్మయ్య గౌడ్,మాజీ సర్పంచ్ గదసిరి వెంకన్న,మాజీ ఉపసర్పంచ్లు ఎండి రఫీ,రడం శ్రీనివాస్,కనుకుల రాంబాబు, వల్లందస్ రవి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్,ప్రభాకర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్, ఎండి రషీద్ ఖాన్,చేడుపెల్లి ఎలందర్,కళ్యం శ్రీనివాస్ రెడ్డి,గుల్లేపెల్లి రాజేష్,కొల్లూరు శ్రీనివాస్,ఆంగోత్ బాల,శ్రీరామ్ కిరణ్,సామల నర్సయ్య,భుక్య అరుణ్, కాట్రేవుల హరికృష్ణ, ఎండి సమీర్, తదితరులు పాల్గొన్నారు.

## కోమరారంలో ఎదేచ్ఛగా అక్రమ మట్టి దందా

- ప్రమాదకరంగా తయారైన మట్టి గుంతలు
- పట్టించుకోని అధికారులు



**ఇల్లందు ప్రతినిధి మే 21, ( తరంగాలు):** ఇల్లందు మండలం కొమరారం గ్రామపంచాయతీ పరిధిలో 225/1/అ, 225/2 అ సర్వే నెంబర్ భూమిలో మైనింగ్ , రెవెన్యూ, కనీసం గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా మట్టి దళారీగా అవతారమెత్తిన ఓ భూబకాసురుడు ఏకంగా 15 నుండి 20 అడుగుల లోతులో మట్టిని జెసిబి లతో తోడేస్తూ, ఒక్కో ట్రాక్టర్ టిప్పుకు 800 నుండి 1000 రూపాయల వరకు తీసుకుంటున్నట్లు సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. రాత్రి పగలు తేడా లేకుండా మట్టిని టాక్టర్లతో అతివేగంగా తరలిస్తుండటంతో రోడ్ల వెంట దుమ్ము, ధూళితో ప్రయాణికులు ప్రయాణించాలంటేనే భయానకంగా తయారయిందని పేర్కొన్నారు. అక్రమ మట్టి దళారికి అడ్డు అదుపు లేకుండా పోయిందని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ మట్టి తోలకాల వల్ల రోడ్లు అక్కడక్కడ పూర్తిగా దెబ్బతింటున్నాయని, అక్రమ మట్టి కొరకు తోడిన గుంతలు ప్రాణాంతకంగా తయారయ్యాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ భూ బకాసురుడి అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని స్థానికులు తెలిపారు.



# నవభారత నిర్మాత స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ





- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే- దొంతి మాధవరెడ్డి
- 58 లక్షలతో పార్క్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలు...

**నర్సంపేట ప్రతినిధి, మే :21( తరంగాలు)** గీసుకొండ మండలం, కె ఎం టి పి రెసిడెన్షియల్ లే అవుట్ గ్రామంలో 58 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పార్క్ అభివృద్ధి పనుల శంకుస్థాపనలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు ఇనగల వెంకట్రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ భారతదేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని, దేశంలో సమాచార సాంకేతిక రంగం, టెలికాం విప్లవానికి ఆయన బలమైన పునాది వేశారని, యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించిన నాయకుడిగా, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ వ్యవస్థ బలోపేతం, మహిళా సాధికారత కోసం రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని... పేదల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ అయితే, మత రాజకీయాల కోసం పనిచేసేది బిజెపి పార్టీ అని విమర్శించారు. ప్రజల కష్టాలు తీరుస్తారని నమ్మి కేంద్రంలో బిజెపికి అధికారం అప్పగిస్తే, యుద్ధ పరిస్థితులను బూచిగా చూపిస్తూ నిత్యవసర వస్తువుల ధరలను పెంచి సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ ఎప్పుడూ ప్రజల మధ్య ఉండే నాయకుడని అన్నారు. దేశ ప్రజలకు ప్రత్యామ్నాయ ఆశగా రాహుల్ గాంధీ ఎదుగుతున్నారని, రానున్న రోజుల్లో ఆయన దేశ ప్రధానమంత్రి కావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఇల్లందు తాసిల్దార్ కార్యాలయంలో మాయమవుతున్న దరఖాస్తులు

- అధికారుల కొరత చూపిస్తూ ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న వైనం



**ఇల్లందు ప్రతినిధి మే 21,( తరంగాలు):** ఇల్లందు పట్టణ, మండల తాసిల్దార్ కార్యాలయంలో క్యాస్ట్, ఇన్కమ్, రెసిడెన్షియల్ ఇతర సర్టిఫికెట్లు పొందేందుకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని దరఖాస్తు దారులు తెలిపారు . వాటిని జిపిఓ లు సెల్ లో ఆన్లైన్ చేసి వాటిపై సరే నిర్వహించి, ( ఆర్ఐ) రెవెన్యూ ఇన్స్పెక్టర్ కు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. మరల ఆర్. ఐ ఆన్లైన్ చేసి సెక్షన్లో చూడమనడం తో సెక్షన్ లో ఎవరు అందుబాటులో లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఇ తతంగమంతా జరిగే లోపు దరఖాస్తులు కనపడకుండా మాయమవుతున్నాయని, రెండవసారి మరల దరఖాస్తు చేసుకోవాల్సి వస్తుందని ప్రజలు మండిపడుతున్నారు. గత తాసిల్దార్ సర్టిఫికెట్ కో రేటు కట్టి ప్రజలను పీడిస్తే,ఈ అధికారుల నిర్లక్ష్యంతో దరఖాస్తులు పోగోడుతూ ఇలా ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆగ్రహిస్తున్నారు. తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులు ఎలా పోతాయి అంటూ ప్రశ్నించారు. దరఖాస్తు చేసుకున్న 45 రోజుల గడువులోపల సర్టిఫికెట్లు అందించలేని పరిస్థితి నెలకొంది అని, జిల్లా అధికారుల ఇల్లందు తాసిల్దార్ కార్యాలయం పై దృష్టి సారించాలని దరఖాస్తుదారులు కోరారు.

## వైరా బిఆర్ఎస్ ఇన్చార్జిగా ఆర్ జె సి కృష్ణ



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : రాష్ట్రంలో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు డిజిటల్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు పార్టీ పరంగా ఇన్చార్జీలను ప్రకటిస్తూ గురువారం అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా వైరా నియోజకవర్గ ఇన్చార్జి గా ఆర్ జె సి కృష్ణను నియమించారు. నియోజకవర్గంలో డిజిటల్ సభ్యత్వాన్ని విజయవంతం చేయాలని ఆర్ జె సి కృష్ణకు సూచనలు ఇచ్చారు. వైరా ఇన్చార్జిగా నియమించినందుకు ఆర్ జె సి కృష్ణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్వాతంత్ర సమరయోధుని పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, మల్లిబాబు యాదవ్



**ఇల్లంతు ప్రతినిధి మే 21, ( తరంగాలు ):** కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన దేశ స్వాతంత్ర సమరయోధులు బైరెడ్డి నారాయణరెడ్డి (98) వృద్ధాప్య అనారోగ్య కారణాలతో మరణించారు. వారి పార్థివ దేహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహ్మద్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, ఏపూరి మహేందర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారు చేసిన త్యాగాలను, స్మృతులను గుర్తు చేసుకుంటూ ఈ దేశం ఒక స్వాతంత్ర సమరయోధుని కోల్పోయిందని, విచారం వ్యక్తం చేశారు. వారి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, తోటకూరి శివయ్య ఎడ్లపల్లి శేషగిరిరావు, రాయల ఉపేందర్,కోటి, కొత్త లింగాల గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"

- యూరియా వినియోగం తగ్గింపు, నేల ఆరోగ్య పరిరక్షణ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం
- మండల వ్యవసాయ అధికారి - భోగ శ్రీనివాస్

**నర్సంపేట ప్రతినిధి, మే :21( తరంగాలు)** ఖానాపురం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దాసరి రమేష్, డాక్టర్ వీరన్న, శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, వరంగల్, పి సారంగం ఎన్ ఎఫ్ ఎస్ ఎం కన్సల్టెంట్ ఆధ్వర్యంలో ఖానాపురం మండల రైతులకు యూరియా వినియోగం తగ్గింపు, నేల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేకంగా అవగాహన, అవసరం మేరకు మాత్రమే రసాయనాలను



వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే పంటల మార్పిడి విధానం, సమతుల్య ఎరువుల వినియోగం, నీటి ఆదా పద్ధతుల గురించి రైతులకు సవివరంగా తెలియజేశారు. మార్కెట్ కు అనుగుణంగా పంటల రకాలు ఎంపిక చేసి, అధిక ఆదాయం పొందే విధానాలపై సూచనలు ఇచ్చారు. వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు అని వివరించారు. సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు ఆలోచించాలి అని, అలాగే చీడపీడలను సమగ్ర పద్ధతుల ద్వారా నివారించాల్సిన అవసరాన్ని రైతులకు సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు శ్రీ వైష్ణవి, శ్రీజ, వ్యవసాయ విస్తరణ అధికారి కె చందన, మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని వ్యవసాయానికి సంబంధించిన వివిధ అంశాలపై తమ సందేహాలని నివృత్తి చేసుకున్నారు.

THARANGALU DAILY NEWS
శుక్రవారం, 22 మే, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## పంట అవశేషాలను కాల్చవద్దు

**జఫర్గడ్ ప్రతినిధి, మే 21,(తరంగాలు):** రైతులు వరి పంటను యంత్రాలతో కోస్తున్నారు. వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల భూమి సారాన్ని కోల్పోతుంది. అదేవిధంగా పశువులకు కావాల్సిన పశు గ్రాసం తగ్గడం వలన పశువుల సంఖ్య తగ్గిపోవడం, పక్కనే వున్నా గ్రామాలకు మంటలు వ్యాపించి ఆస్తి నష్టం జన నష్టం కలగడం జరుగుతుందని వర్ధన్నపేట్ సి ఐ కొమ్ముూరి శ్రీనివాస రావు రైతులకు సూచించారు. వరి కోత మిషన్ తో పంటను కోసే సమయంలో పైకి కోయడం ద్వారా వరి కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి. అవసరం ఉన్న రైతులు గడ్డిని తీసుకెళు న్నారు. మరికొంతమంది అక్కడే వదిలేస్తున్నారు. దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డు వస్తాయని రైతులు వరి కొయ్యలను తగలబెడుతున్నారు. దీనివల్ల నష్టం జరిగే అవకాశం ఉంటుందని రైతులు ఎట్టి పరిస్థితుల్లో వరి కోయ్యలను తగలబెట్టవద్దని వర్ధన్నపేట్ సి ఐ రైతులను కోరారు. ఖరీఫ్ లేదా రబిలో వరి పంటను సాగు చేసిన తరువాత, ఇలా చెయ్యడం వలన పర్యావరణానికి మట్టికి తీరని నష్టం వాటిల్లుతుంది. వరి సాగు చేసే ప్రాంతాల్లో ఎక్కువశాతం రైతులు ఈ పద్దతిని పాటించడం ద్వారా వాయు కాలుష్యంతో పాటు, మట్టికి కూడా నష్టం వాటిల్లుతుందని అయన తెలియ చేసారు . కొత్త పంటల సాగుకు సిద్ధం చేసే పనుల్లో రైతులు బిజీగా ఉన్నారు. అయితే ఈ క్రమంలో పొలాల్లో మిగిలిపోయిన పత్తి కట్టె, వరి, మొక్కజొన్న కొయ్యలను రైతులు నిప్పుపెట్టి కాల్చడం ఆందోళన కలిగిస్తోందన్నారు. రైతులకు ఇది తక్కువ ఖర్చుతో త్వరగా పూర్తయ్యే మార్గంలా కనిపిస్తున్నప్పటికీ, దీని వెనుక దాగి ఉన్న ప్రమాదాలు మాత్రం తీవ్రంగా ఉన్నాయని ఆయన హెచ్చరించారు. కానీ అదే మంట భూమి భవిష్యత్తును నెమ్మదిగా నాశనం చేస్తోందని అయన అన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలో ఉండే నత్రజని వంటి ముఖ్య పోషకాలు తగ్గిపోవడంతో పాటు, పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు, మిత్ర పురుగులు కూడా నశిస్తున్నాయని సి ఐ కొమ్ముూరి శ్రీనివాస రావు రైతులకు తెలిపారు.

## ఉద్యోగులు సమయపాలన పాటించాలి

- ఐడీఓసీ కార్యాలయంలోని వివిధ శాఖలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ మే 21**



ఐడీఓసీ కార్యాలయంలోని వివిధ శాఖల కార్యాలయాలను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన, క్రమశిక్షణ, ప్రజలకు అందించే సేవలపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్ జిల్లా విద్యాశాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, పౌర సరఫరాల శాఖ, కార్మిక శాఖ, ఉపాధి కల్పన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో సిబ్బంది హాజరు, విధుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. తనిఖీల సందర్భంగా కలెక్టర్ ప్రతి కార్యాలయంలోని సీట్ల వద్దకు వెళ్లి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న సీట్లను పరిశీలించి సంబంధిత ఉద్యోగులు ఇప్పటివరకు ఎందుకు విధులకు హాజరుకాలేదని అధికారులను ప్రశ్నించారు. సరైన కారణాలు తెలియజేయకుండా ఆలస్యంగా వస్తున్న సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని, ఈరోజు జీతంలో కోత విధించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, ప్రతి ఉద్యోగి ఉదయం 10:30 గంటలలోపు తప్పనిసరిగా కార్యాలయాలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. విధులకు హాజరైన ప్రతి ఉద్యోగి హాజరు రిజిస్టర్‌లో తప్పనిసరిగా సంతకం చేయాలని సూచించారు. నిర్ణీత సమయానికి కార్యాలయాలకు రాకపోవడం లేదా హాజరు రిజిస్టర్‌లో సంతకం చేయని వారిని గైర్హాజరుగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తారని, ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడకూడదని అన్నారు . ప్రతి శాఖలో అధికారులు, ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన, క్రమశిక్షణ, పారదర్శకత పెంపొందించేందుకు ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులకు హాజరు పెంచాలి: కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ మే 21**

లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. కార్మికులకు తాగునీరు, టెంట్లు, ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో 300 జాబ్ కార్డులు ఉండగా 146 మంది మాత్రమే పనులకు హాజరవుతున్నారని తెలుసుకున్న కలెక్టర్, అర్హులైన ప్రతి కుటుంబం నుంచి ఎక్కువ మంది పనులకు హాజరయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. పనుల నిర్వహణలో పారదర్శకత పాటిస్తూ కార్మికుల హాజరు, పని దినాలు సక్రమంగా నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు.

## పర్యాటక ప్రాంతాల ప్రచారానికి సోషల్ మీడియా వినియోగించాలి: కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ మే 21**

పర్యాటక వారోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ ఐడిఓసీ కార్యాలయంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని కిన్నెరసాని, భద్రాచలం, పర్ణశాల తదితర పర్యాటక ప్రాంతాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. పర్యాటక రంగ అభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. అనంతరం జిల్లాలోని పర్యాటక ప్రాంతాల విశేషాలతో రూపొందించిన గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి పరంధామరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తరగతి గదుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణమూర్తి..
- అర్పనపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించిన డీఈఓ
- ప్రీ ప్రైమరీ, 8వ తరగతి నిర్వహణకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడి.



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,మే. 21,తరంగాలు**

:కేసముద్రం జూన్ 12వ తేదీ నుండి పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల కోసం నాలుగు తరగతి గదులను త్వరితగతిన సిద్ధం చేయాలని, పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఎ. సత్యనారాయణమూర్తి సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామంలోని ఎం.పీ.యు.పీ.ఎస్. పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను గురువారం మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఎ. సత్యనారాయణమూర్తి కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి ఎ. సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ... ఎం.పీ.యు.పీ.ఎస్. అర్పనపల్లి పాఠశాల యందు ప్రస్తుతం 1 నుండి 7వ తరగతి వరకు తరగతులు నిర్వహించబడుతున్నాయని, ఈ విద్యా సంవత్సరం నుండి పాఠశాలలో ప్రీ ప్రైమరీతో పాటు 8వ తరగతి నిర్వహణ కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని డిఇఓ సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి,కాంట్రాక్టర్ జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.



## పోలీస్ దర్బార్ నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.శబరీష్



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మే.21,తరంగాలు** మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆధ్వర్యంలో ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బందితో పోలీస్ దర్బార్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, ఆర్.ఐలు సోములు, భాస్కర్, అనిల్, నాగేశ్వర్రావు, ఆర్.ఎస్.ఐలు,ఏఆర్ ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ పోలీసు శాఖలో ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, వీఐపీ బందోబస్తు విధులు, ఎన్నికల డ్యూటీలు, ప్రజా భద్రత విధులు, ప్రత్యేక ఆపరేషన్లు, పండుగల సమయంలో నిర్వహించే బందోబస్తు వంటి కీలక బాధ్యతలను ఏఆర్ సిబ్బంది సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అభినందించారు. ఇదే క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు కొనసాగించాలని సూచించారు. పోలీస్ శాఖపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచే విధంగా ప్రతి పోలీస్ సిబ్బంది నిజాయితీతో పనిచేయాలని,శాఖలో అవినీతికి ఎలాంటి స్థానం లేదని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేదా రాజీ ఉండదని హెచ్చరించారు. రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ మార్గదర్శకాల మేరకు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. సిబ్బంది సంక్షేమం పట్ల జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, విధుల్లో ఎదురయ్యే ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, వసతి, డ్యూటీ సమయాలకు సంబంధించిన అంశాలను అధికారులకు నేరుగా తెలియజేయాలని సూచించారు. సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

- డాక్టర్ బి. రవి రాథోడ్



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మే.21,తరంగాలు:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ మహబూబాబాద్ పట్టణంలోని దీప్తి హాస్పిటల్, పొనుగోటి హాస్పిటల్,వెన్నెల హాస్పిటల్, వీరభద్ర హాస్పిటల్స్ ని ఆకస్మికం గా తనిఖీ చేశారు. డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ రోగుల ప్రయోజనార్థం ప్రతి సేవకు సంబంధించిన రుసుములు, అందుబాటులో ఉన్న సౌకర్యాలను స్థానిక భాషతో పాటు ఆంగ్ల భాషలో కూడా స్పష్టంగా కనిపించే ప్రదేశంలో ప్రదర్శించాలని,క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, బయోమెడికల్, పొల్యూషన్, బి తదితర అవసరమైన లైసెన్సులను స్పష్టంగా కనిపించే ప్రదేశంలో ప్రదర్శించాలని తెలిపారు. కన్సల్టెంట్ వైద్యుల జాబితాను స్పష్టంగా కనిపించే ప్రదేశంలో ప్రదర్శించాలని అగ్నిమాపక శాఖ (112), పోలీస్ (100), అత్యవసర సేవలు (108) వంటి అత్యవసర మొబైల్ నంబర్లను సంస్థ ప్రాంగణంలో ప్రదర్శించాలని, సూచనల కోసం అవసరమైన సైన్ బోర్డులను ప్రదర్శించాలని, రిజిస్ట్రేషన్ నిబంధనలు పాటించనట్లయితే ఏ సమయంలోనైనా రిజిస్ట్రేషన్ రద్దు చేయబడుతుందని అన్నారు. స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్టు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని,లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ, మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని, అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు. అనే బోర్డు పెట్టాల్సిందిగా ఆదేశించారు, ఫామ్ ఎఫ్ ఏరోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన అన్ని ఫారం-ఎఫ్ లు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు దరల పట్టికను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీ మెసర్స్ కు సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని పేరుకొన్నారు. ఈ కార్యక్రమం లో ఇన్చార్జ్ పి ఓఎంహెచ్ఎన్ డాక్టర్ విరాజిత, లోక్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ ప్రతినిధి,మే 21,తరంగాలు**



:రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు. చెన్నారావుపేట మండలం పాపయ్యపేటలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, నెక్కొండలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. పాపయ్యపేట ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సెంటర్ ఇన్‌చార్జ్‌లకు సూచించారు. రైస్ మిల్లర్లపై వస్తున్న ఆరోపణల



నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాధాకృష్ణ రైస్ మిల్లును కూడా సందర్శించారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి, రైతుల ధాన్యాన్ని దించడంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రైస్ మిల్ యజమానికి సూచించారు. అనంతరం నెక్కొండలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈసారి మొక్కజొన్న దిగుబడి అధికంగా వచ్చినందున రైతులకు ఇబ్బందులు కలగకుండా హమాలీల సంఖ్యను పెంచి, సరుకు సురక్షితంగా గోదాములకు చేరేలా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో రైతులకు తాగునీరు, నీడ వంటి మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ సెంటర్ ఇన్‌చార్జ్‌లకు సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జెడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి, డీసీఓ నీరజ, డీఎం సివిల్ సప్లైస్ సంధ్యారాణి, డీసీఎస్ఓ కిష్టయ్య, డీఆర్డీఓ నాగ పద్మజ , వ్యవసాయ శాఖ అధికారి సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్లను ప్రారంభించిన జిల్లా ఎస్పీ



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే.21, తరంగాలు**:మహబూబాబాద్ పట్టణంలోని నెహ్రూ సెంటర్, మదర్ థెరిస్సా సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన నూతన ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్లను జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఐపీఎస్ ప్రారంభించారు. పట్టణంలో పెరుగుతున్న వాహన రద్దీ, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఈ సిగ్నల్ వ్యవస్థను అమలు చేసినట్లు తెలిపారు.జిల్లా ఎస్పీ శబరిష్ మాట్లాడుతూ ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించాలని సూచించారు. రెడ్ సిగ్నల్ వద్ద వాహనాలను ఆపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగించడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించడంతో పాటు సురక్షితమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని జిల్లా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, టౌన్ సీఐ రఘుపతి రెడ్డి, ట్రాఫిక్ ఎస్.ఐ అరుణ్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాసం షాపింగ్ మాల్ నందు షీ టీం అవగాహన కార్యక్రమం




**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే. 21, తరంగాలు**:మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. పి. శబరిష్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు గురువారం మహబూబాబాద్ టౌన్ నందు స్థానిక కాసం షాపింగ్ మాల్ నందు పనిచేస్తున్న మహిళా వర్కర్స్‌కు మహబూబాబాద్ షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై కుమారి సునంద, మాట్లాడుతూ:-మహిళల భద్రత, కార్యాలయాలు, మహిళలు వర్క్ చేసే ప్రదేశాలో జరిగే వేధింపులు, వ్యక్తిగత రక్షణ మరియు అప్రమత్తతపై అవగాహన కల్పించారు.మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే యాజమాన్యానికి, పోలీసులకు లేదా షీ టీంకు సమాచారం ఇవ్వాలని సూచించారు.మహబూబాబాద్ షీ టీం నెంబర్: 8712656935,అత్యవసర నెంబర్: ఐఖుశ్రీ 100/112,సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్: 1930,మహిళ హెల్ప్ లైన్ నెంబర్: 181/1091.చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్1098,అదేవిధంగా అనుమానాస్పద వ్యక్తులు, అసభ్య ప్రవర్తన, సోషల్ మీడియా వేధింపులు మరియు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో మహిళలు తమ భద్రత కోసం తీసుకోవాల్సిన నివారణ చర్యలు, అత్యవసర సహాయ నంబర్లు మరియు షీ టీం సేవల గురించి వివరించారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ సమస్యలను తెలియజేయాలని షీ టీం ఎస్సై సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్ కాసం షాపింగ్ మాల్ సిబ్బంది శమీనా, నవీన్, మనోజ్, సతీష్ మరియు 50 మంది మహిళా వర్కర్లు,షీ టీం సిబ్బంది రమేష్, ప్రియాంక పాల్గొన్నారు.

## రూ.58 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**వరంగల్ ప్రతినిధి,మే 21, తరంగాలు** :గీసుగొండ మండలంలోని వరంగల్ టెక్స్‌టైల్ పార్క్ పరిధిలో గల రాజీవ్ గాంధీ టౌన్‌షిప్‌లో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కూడా ) నిధులు రూ.58 లక్షలతో నిర్మించనున్న రాజీవ్ గాంధీ విగ్రహం మరియు నూతన పార్కు అభివృద్ధి పనులకు గురువారం ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు,దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ నిరంతరం పనిచేశారన్నారు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో భూముల కోల్పోయిన భూ నిర్వాసితులకు రుణపడి ఉంటాము అని, రాజీవ్ గాంధీ టౌన్ షిప్ లో మెరుగైన వసతులతో కూడిన ఆధునిక మోడల్ కాలనీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ టెక్స్టైల్ పార్క్ అభివృద్ధిలో భాగంగా ఆ ప్రాంతాని అభివృద్ధి చేసేందుకు రాజీవ్ గాంధీ టౌన్షిప్ పేరు పెట్టడం హర్షనీయమని వారు పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ టౌన్‌షిప్ పరిసర ప్రాంతాల ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, మెరుగైన వసతులు కల్పించేలా ఈ పార్కును అభివృద్ధి చేయనున్నట్లు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కూడా సిపిఓ అజిత్ రెడ్డి, గీసుకొండ తహసిల్దార్ రియాజుద్దీన్, సంగెం తాసిల్దార్ రాజ్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



(సంపాదకీయం)

## ఆఫ్‌లైన్ జీవితం సాధ్యమేనా

- ఇంటర్నెట్ లేకుండా ఒక రోజు -- నిజంగా సాధ్యమేనా?
- సౌకర్యంగా మొదలైన సాంకేతికత ఇప్పుడు అవసరంగా మారిందా?
- డిజిటల్ ప్రపంచంపై పెరుగుతున్న ఆధారపడటం కొత్త ప్రశ్నలు లేవనెత్తుతోందా?
- మనిషి జీవితం ఇంటర్నెట్ చుట్టూనే తిరుగుతోందా?




డెస్క్, మే 21 ఒకప్పుడు ఇంటర్నెట్ అంటే ప్రత్యేక అవసరం. ఇప్పుడు అది జీవనశైలిలో భాగమైపోయింది. ఉదయం కళ్లుతెరిచిన దగ్గర నుంచి రాత్రి నిద్రపోయే వరకు మన జీవితంలోని దాదాపు ప్రతి పని ఇంటర్నెట్‌తో ముడిపడి ఉంది. సమాచారం తెలుసుకోవడం, పని చేయడం, చదువు, కొనుగోళ్లు, చెల్లింపులు, వినోదం, సంభాషణలు ఇలా అన్నీ డిజిటల్ ప్రపంచంలోకి చేరిపోయాయి. ప్రపంచ జనాభాలో సుమారు 74 శాతం మంది ఇప్పుడు ఇంటర్నెట్ వినియోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 600 కోట్ల మంది ఆన్‌లైన్‌లో ఉన్నారని తాజా గణాంకాలు చెబుతున్నాయి. కొన్ని సంవత్సరాల క్రితం వరకు ఇంట్లో ఇంటర్నెట్ లేకపోయినా పెద్ద సమస్యగా భావించేవారు కాదు. కానీ ఇప్పుడు కొన్ని గంటల పాటు సేవలు నిలిచిపోయినా అసౌకర్యం మొదలవుతోంది. చాలా మందికి మొబైల్ డేటా పనిచేయకపోతే అసహనం పెరుగుతోంది. ఇది కేవలం అలవాటు కాదు, జీవన విధానంలో వచ్చిన భారీ మార్పుకు సంకేతంగా కనిపిస్తోంది.ప్రస్తుతం యువతలో ఎక్కువ భాగం డిజిటల్ ప్రపంచంలోనే ఎక్కువ సమయం గడుపుతోంది. రోజువారీ సంభాషణలు కూడా క్రమంగా ప్రత్యక్షంగా కాకుండా తెరల మీదకు మారుతున్నాయి. పరిశోధనల ప్రకారం చాలామంది యువత ఇంటర్నెట్ లేకుండా ఉంటే ఆందోళనకు గురవుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. సాంకేతికతపై ఆధారపడటం క్రమంగా మానసిక ప్రభావాలను కూడా కలిగిస్తోందనే ఆందోళనలు పెరుగుతున్నాయి. తాజా అధ్యయనాల ప్రకారం ప్రపంచంలో చాలా మంది వినియోగదారులు దాదాపు రోజంతా ఆన్‌లైన్‌లోనే ఉంటున్నారు. కొన్ని సర్వేలు పెద్ద సంఖ్యలో ప్రజలు “ఎప్పుడూ ఇంటర్నెట్‌లోనే ఉంటాం” అని పేర్కొన్నాయి. ముఖ్యంగా యువతలో ఈ ధోరణి మరింత వేగంగా పెరుగుతోందని అధ్యయనాలు వెల్లడించాయి.ఇంటర్నెట్ మనకు ఎన్నో సౌకర్యాలు అందించింది అనడంలో సందేహం లేదు. ఒకప్పుడు గంటలు పట్టే పనులు ఇప్పుడు నిమిషాల్లో పూర్తవుతున్నాయి. బ్యాంకింగ్ నుంచి విద్య వరకు, ఉద్యోగాల నుంచి వైద్య సేవల వరకు ప్రతిదీ అందుబాటులోకి వచ్చింది. గ్రామీణ ప్రాంతాలకు కూడా కొత్త అవకాశాల తలుపులు తెరిచింది. డిజిటల్ మార్పు అభివృద్ధికి పెద్ద వేదికగా నిలిచింది. కానీ మరోవైపు ఈ సౌకర్యమే ఆధారపడటంగా మారుతుందా అన్న ప్రశ్న కూడా ఎదురవుతోంది. కొందరు రోజు మొత్తం ఎన్ని గంటలు తెర ముందు గడుపుతున్నారో కూడా గుర్తించలేని పరిస్థితి కనిపిస్తోంది. అధిక వినియోగం నిద్ర సమస్యలు, ఒత్తిడి, ఏకాగ్రత లోపాలకు దారితీస్తోందని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి.ఇటీవల ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయిన సంఘటనలు కూడా చర్చనీయాంశమయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో ఇంటర్నెట్ అంతరాయం కలిగితే విద్య, వ్యాపారం, రవాణా, సమాచార వ్యవస్థలు వెంటనే ప్రభావితమవుతున్నాయి. 2025లో ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయిలో ఇంటర్నెట్ నిలిపివేతలు నమోదయ్యాయని నివేదికలు పేర్కొన్నాయి. ఇప్పుడు ప్రశ్న ఒక్కటే. నిజంగా ఒక రోజు ఇంటర్నెట్ లేకుండా గడపగలమా? సమాధానం వ్యక్తులవారీగా మారవచ్చు. కానీ ప్రయత్నిస్తే సాధ్యమేనని కొందరు చెబుతారు. కుటుంబంతో సమయం గడపడం, పుస్తకాలు చదవడం, బయటకు వెళ్లడం, ప్రత్యక్ష సంభాషణలు పెంచుకోవడం వంటి మార్గాలు ఇప్పటికీ మన చుట్టూనే ఉన్నాయి.సాంకేతికతను పూర్తిగా దూరం చేయడం సాధ్యం కాదు. అవసరం కూడా కాదు. సమస్య సాంకేతికతలో లేదు. దాన్ని ఎలా ఉపయోగిస్తున్నామన్నదే అసలు విషయం. మనం ఇంటర్నెట్‌ను నియంత్రిస్తున్నామా, లేక ఇంటర్నెట్ మన సమయాన్ని నియంత్రిస్తోందా అనే ప్రశ్న ప్రతి ఒక్కరూ తమను తాము అడగాల్సిన అవసరం ఉంది. ఇంటర్నెట్ లేకుండా ఒక రోజు గడపడం కష్టమై ఉండొచ్చు. కానీ అది అసాధ్యం కాదు. అసలు పరీక్ష ఇంటర్నెట్ లేకపోవడంలో కాదు, మన అలవాట్లపై మనకున్న నియంత్రణలో ఉంది. సాంకేతికత మనిషి జీవితాన్ని సులభం చేయాలి కానీ పూర్తిగా తన చుట్టూ తిప్పుకునేలా చేయకూడదు. భవిష్యత్తులో డిజిటల్ ప్రపంచం మరింత విస్తరించే అవకాశం ఉన్న నేపథ్యంలో సమతుల్యత నేర్చుకోవడం ఇప్పుడు అత్యంత అవసరంగా కనిపిస్తోంది.

## దేశాభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

- మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య,ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్



వర్ధన్నపేట ప్రతినిధి, మే 21,తరంగాలు : దేశాభివృద్ధికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య,ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, జిల్లా నాయకులు పొశాల వెంకన్న గౌడ్ అన్నారు. వర్ధన్నపేట మండలం,ఇల్లంద గ్రామంలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎద్దు సత్యనారాయణ,నరుకుడు వెంకటయ్య,కమ్మగోని ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారత దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. సాంకేతిక రంగానికి పునాది వేసిన నాయకుడు అని కొనియాడారు.యువత భవిష్యత్తు ను దృష్టిలో



పెట్టుకొని కమ్యూనికేషన్ వ్యవస్థ ను తీసుకొచ్చి టెలిఫోన్ విప్లవానికి శ్రీకారం చుట్టారు.దళిత,నిమ్న వర్గాల, పిల్లలకు నాణ్యమైన విద్య ను అందించాలనే లక్ష్యంతో 1986 లో జవహర్ నవోదయ స్కూల్ ను తీసుకొచ్చారు.61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు వయసు ను 21వయసు ఉన్న నిబంధనలు తొలగించి 18సంవత్సరాలకు కుదించారు.ఇలా వయస్సు ను తగ్గించి దేశ యువత కు రాజకీయంగా హక్కులు విస్తరింపచేయడం జరిగింది.73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలకు రాజ్యాంగ హోదా కల్పిస్తూ మహిళ రిజర్వేషన్ లకు పునాది వేశారు. మహిళలకు,ఎస్సీ, ఎస్టీ, బి సి లకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలులోకి తీసుకొచ్చిన ఘనత కూడా రాజీవ్ గాంధీది అన్నారు.నాడు రాజీవ్ గాంధీ చేపట్టిన చర్యలను ప్రస్తుత నరేంద్ర మోదీ ప్రభుత్వాలు స్ఫూర్తిగా తీసుకుంటే దేశం గర్వించే విధంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్,ఈగ దామోదర్, ఉప సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు నాంపేల్లి రవీందర్,యూత్ కాంగ్రెస్ మండల పార్టీ ఉప అధ్యక్షుడు కుల్ల యాకంతం, ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ ఎద్దు శ్రీనివాస్,దమ్మన్నపేట సర్పంచ్ దుబ్బ అంజయ్య,ఇల్లంద టెంపుల్ చైర్మన్ మైదం బుచ్చి మల్లు,ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎద్దు రాజేంద్ర ప్రసాద్, కొత్తపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి యాదగిరి గౌడ్, ఇందిరమ్మ కమిటి మెంబర్లు గుంటి కుమారస్వామి,గడ్డం సమ్మయ్య గౌడ్,ఎస్సీ సెల్ మండల నాయకులు మరుపట్ల సాయికుమార్, ఎస్టీ సెల్ మండల నాయకులు బాబు




లాల్,రామోజీ తండా నాయకులు భూక్యా శంకర్, ఉప్పునూతుల దేవేందర్, భూక్యా చిన్న శంకర్, ఎం డి యాకూబ్,దుప్పెల్లి ఏలీయా,బూడిద శ్రీను,పోషాల మధు,మైదం శ్రీనివాస్ ,మల్లెపాక ఇద్దయ్య తదితరలు పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
శుక్రవారం, 22 మే, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## బాధితుల్లో భరోసా కల్పించాలి

- కొత్త అధికారులకు సీపీ సూచనలు
- ఫిర్యాదులపై పారదర్శక విచారణకు ఆదేశం
- ప్రజల్లో నమ్మకం పెంచాలని పిలుపు




వరంగల్, మే 21: పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడిలో న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించాలని వరంగల్ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. ప్రజలకు న్యాయం అందించడంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విధుల్లో పారదర్శకత, బాధ్యతతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. టాస్క్ ఫోర్స్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బండారి రాజు, మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కె. స్వామి గురువారం పోలీసు కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కమిషనర్‌కు మొక్కను అందజేశారు. సమావేశంలో మాట్లాడిన పోలీసు కమిషనర్ ప్రజల సమస్యల పరిష్కారంలో సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును సున్నితంగా పరిగణించి స్పందించాలని తెలిపారు.ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ జరపాలని ఇరువురు అధికారులకు ఆదేశించారు. బాధితులకు సరైన సమయంలో స్పందించడం ద్వారా ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం కూడా పోలీసు విధుల్లో ముఖ్య భాగమని కమిషనర్ తెలిపారు. చట్టపరమైన విధులు నిర్వహించేటప్పుడు మానవతా దృక్పథాన్ని కూడా పాటించాలని సూచించారు. పోలీసు శాఖపై ప్రజల్లో నమ్మకం పెంచేలా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ప్రజా సేవే ప్రధాన లక్ష్యంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## యువత రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

- వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



వరంగల్ ప్రతినిధి, మే 21,తరంగాలు : యువత రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీ కడియం కావ్య పిలుపునిచ్చారు.భారతరత్న, దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్థంతిని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ ) కార్యాలయంలో ఆయన చిత్రపటానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎంజీఎం సర్కిల్‌లో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. గీసుగొండ మండలంలోనికోనాయిమాకుల వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.గీసుగొండ మండలం, కె.యం.టి.పీ రెసిడెన్షియల్ లేఅవుట్ గ్రామంలో 58 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ భారతదేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో సమాచార సాంకేతిక రంగం, టెలికాం విప్లవానికి ఆయన బలమైన పునాది వేశారని పేర్కొన్నారు.యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించిన నాయకుడిగా రాజీవ్ గాంధీ చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, మహిళా సాధికారత కోసం రాజీవ్ గాంధీ చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తోందని తెలిపారు. దేశ ఐక్యత, లౌకికవాద పరిరక్షణ కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం.. పేదల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ అయితే, మత రాజకీయాల కోసం పనిచేసేది బీజేపీ పార్టీ అని విమర్శించారు. ప్రజల కష్టాలు తీరుస్తారని నమ్మి కేంద్రంలో బీజేపీకి అధికారం అప్పగిస్తే, యుద్ధ పరిస్థితులను బూచిగా చూపిస్తూ నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ ఎప్పుడూ ప్రజల మధ్య ఉండే నాయకుడని అన్నారు. దేశ ప్రజలకు ప్రత్యామ్నాయ ఆశగా రాహుల్ గాంధీ ఎదుగుతున్నారని, రానున్న రోజుల్లో ఆయన దేశ ప్రధానమంత్రి కావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కలం ద్వారా సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకురావాలి

- కవి సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హన్మకొండ ప్రతినిధి, మే 21,తరంగాలు :కవులు, రచయితలు తమ కలం ద్వారా సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. హనుమకొండ కాకాజీ అడ్వకేట్స్ కాలనీలో తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన "కవిత్వంతో కలుద్దాం" కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రతి సామాజిక ఉద్యమాన్ని అందుకునే తొలి సాహిత్య రూపం కవిత్వమని అన్నారు. పోరాటాల కేంద్రంగా పేరుగాంచిన వరంగల్, సాహిత్య ఉద్యమాల్లో కూడా ఎప్పటికప్పుడు అగ్రగామిగా నిలుస్తోందని పేర్కొన్నారు. దేశీయ తెలుగులో సాహిత్య సృజనకు శ్రీకారం చుట్టిన పాలకుర్తి సోమన వారసత్వం, "సాహిత్యం ప్రజల కోసమే" అనే పోతన భావజాలాన్ని ఓరుగల్లు సాహితీవేత్తలు నేటికీ ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు.మనం జీవిస్తున్న ప్రపంచంలో అనేక అసమానతలు, అధిపత్య ధోరణులు ఇంకా కొనసాగుతున్నాయని, అలాంటి పరిస్థితుల్లో సమాజాన్ని చైతన్యపరిచే శక్తి సాహిత్యానికి ఉందని అన్నారు. యువతలో పఠనాభిరుచి, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు ఇటువంటి కవి సమ్మేళనాలు ఎంతో దోహదపడతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో కుంజ కళ్యాణి రచించిన "కంక పొద" పుస్తకాన్ని అంజనీ దేవి పరిచయం చేశారు. అనంతరం పలువురు రచయితలు, కవులు తమ కవితలను చదివి వినిపించారు.ఈ సమావేశంలో పొట్లపల్లి శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ మాధవి, అసనాల శ్రీనివాస్, బిల్ల మహేందర్, బాలబోయిన రమాదేవి తదితరులతో పాటు హనుమకొండ జిల్లాకు చెందిన పలువురు కవులు, రచయితలు పాల్గొన్నారు.



## ములుగు పర్యాటకానికి కొత్త ప్రోత్సాహం




- రీల్స్ పోటీలపై ప్రత్యేక సమావేశం
- పర్యాటక ప్రచారానికి వినూత్న ప్రయత్నం
- ప్రపంచానికి ములుగు అందాలు పరిచయం

ములుగు, మే 21 : ములుగు జిల్లా పర్యాటక ప్రాంతాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. ఇందులో భాగంగా నిర్వహించనున్న ప్రభావశీల వీడియోల పోటీపై జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో పర్యాటక ప్రచారానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ములుగు జిల్లాలోని ప్రకృతి అందాలు, సాంస్కృతిక వారసత్వం, చారిత్రక ప్రదేశాలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. సామాజిక మాధ్యమాల ప్రభావం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వాటిని పర్యాటక అభివృద్ధికి వినియోగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ప్రభావశీలులు, మీడియా ప్రతినిధులు, సామాజిక మాధ్యమాల నిర్వాహకులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి చర్చించారు. పోటీ నిర్వహణ విధానం, నమోదు ప్రక్రియ, ఎంపిక ప్రమాణాలు, బహుమతుల వివరాలపై వారికి సమగ్ర సమాచారం అందించారు. ఎక్కువ మందికి చేరే విధంగా ఆకర్షణీయమైన వీడియోలు రూపొందించాలని సూచించారు. ములుగు జిల్లాలో పర్యాటక రంగానికి అపార అవకాశాలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. అటవీ ప్రాంతాలు, జలపాతాలు, ప్రకృతి సోయగాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు వంటి అనేక విశిష్ట ప్రదేశాలు జిల్లాలో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతాలను డిజిటల్ వేదికల ద్వారా ప్రపంచానికి చేరవేయడం వల్ల పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం యువత సామాజిక మాధ్యమాల్లో ఎక్కువ సమయం గడుపుతున్నందున అలాంటి వేదికల ద్వారా ప్రచారం చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు. చిన్న వీడియోల ద్వారా ములుగు ప్రత్యేకతలను వినూత్నంగా ప్రజెంట్ చేయడం ద్వారా పర్యాటక రంగానికి ఊతం లభిస్తుందని వివరించారు. ములుగు జిల్లా పర్యాటక అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రజలు, యువత, సామాజిక మాధ్యమాల ప్రతినిధులు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు.

## మద్దిమడుగులో ఘోర అగ్నిప్రమాదం ఘటన

- ఐదు దుకాణాలు పూర్తిగా దగ్ధం
- షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు
- సాయం కోరుతున్న బాధిత కుటుంబాలు



నాగర్‌కర్నూలు, మే 21 : నాగర్‌కర్నూలు జిల్లాలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుని స్థానికంగా విషాద వాతావరణం నెలకొంది. పదర మండలంలోని మద్దిమడుగు గ్రామంలో పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయం ఎదుట ఉన్న ఐదు దుకాణాలు మంటల్లో పూర్తిగా కాలిబూడిదయ్యాయి. అర్ధరాత్రి సమయంలో జరిగిన ఈ ప్రమాదంతో గ్రామస్థులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మంటల తీవ్రతతో కొద్దిసేపు ఆ ప్రాంతమంతా భయాందోళనలకు గురైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎండీ గౌస్‌కు చెందిన దుకాణంలో తొలుత షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. రాత్రి వేళలో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో చుట్టుపక్కల వారు బయటకు పరుగులు తీశారు. చిన్నగా మొదలైన మంటలు క్షణాల్లోనే పెద్ద ఎత్తున వ్యాపించి పక్కనే ఉన్న దుకాణాలను కూడా చుట్టుముట్టాయి. ఎండీ గౌస్‌కు చెందిన దుకాణంతో పాటు నేనావత్ బోడి, శ్రీను, వెంకటేష్, మల్లేష్ గౌడ్‌లకు చెందిన దుకాణాలకు మంటలు వ్యాపించాయి. మంటల వేగం ఎక్కువగా ఉండటంతో గ్రామస్థులు వాటిని అదుపు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. మంటలు మరింత ఎగిసిపడటంతో దుకాణాల్లోని సామగ్రి మొత్తం అగ్నికి ఆహుతైంది.ఈ ప్రమాదంలో వ్యాపారి శ్రీను కుటుంబం తీవ్రంగా నష్టపోయినట్లు స్థానికులు తెలిపారు. దుకాణంతో పాటు కుటుంబానికి సంబంధించిన వస్తువులు కూడా అగ్నికి ఆహుతి కావడంతో వారు కట్టుబట్టలతో మిగిలిపోయారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారిగా జీవనాధారం కోల్పోవడంతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అయితే సిబ్బంది స్పందనలో నిర్లక్ష్యం కనిపించిందని ఆరోపిస్తున్నారు. ఆపరేటర్ లేరని, వస్తున్నామని చెబుతూ ఆలస్యం చేశారని, అగ్నిమాపక వాహనం సంఘటన స్థలానికి చేరుకునేలోపే భారీ నష్టం జరిగిపోయిందని వాపోయారు. ఈ ప్రమాదంలో ఒక్కో దుకాణదారుడికి సుమారు ఎనిమిది లక్షల నుంచి పది లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమను ఆదుకోవాలని, నష్టపరిహారం అందించాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వరంగల్‌లో మిస్టింగ్ బస్ స్టాప్‌లు ప్రారంభం




- ఎండల నుంచి ప్రజలకు ప్రత్యేక ఉపశమనం
- హనుమకొండలో వినూత్న ఏర్పాట్లు
- ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రారంభించిన సేవలు

హనుమకొండ, మే 21 ఎండల తీవ్రతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నగర ప్రజలకు ఉపశమనం కల్పించే లక్ష్యంతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వినూత్న చర్యలకు శ్రీకారం చుట్టింది. ప్రయాణికులు బస్ స్టాప్‌ల వద్ద వేడి కారణంగా ఇబ్బందులు పడకుండా హనుమకొండలో ప్రత్యేకంగా మిస్టింగ్ వాటర్ బస్ స్టాప్‌లను ఏర్పాటు చేసింది. ఈ కొత్త సౌకర్యాలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ప్రారంభించారు. వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా బస్ స్టాప్‌ల వద్ద బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు మండే ఎండలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు చల్లదనం అందించేలా మిస్టింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ ప్రత్యేక బస్ స్టాప్‌లలో ఏర్పాటు చేసిన మిస్టింగ్ వ్యవస్థ ద్వారా నీటి తుంపర్లు గాలిలో వ్యాపించి పరిసర ఉష్ణోగ్రతను తగ్గిస్తాయి. దీంతో బస్ కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులకు కొంత ఉపశమనం లభిస్తుంది. అధిక ఉష్ణోగ్రతల సమయంలో ఇది ప్రయాణికులకు ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు.ప్రస్తుతం హనుమకొండలో ప్రయోగాత్మకంగా ఈ సౌకర్యాన్ని ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తే నగరంలోని మరిన్ని ప్రాంతాల్లో కూడా ఇలాంటి బస్ స్టాప్‌లను ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నగర అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మండుతున్న ఎండల్లో నగర ప్రజలకు ఉపశమనం కలిగించేలా కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు.నగరాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పుల ప్రభావం దృష్ట్యా ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం అవసరమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నగర ప్రజలకు కొంత ఉపశమనం కలిగించడమే కాకుండా ఆధునిక నగర సౌకర్యాల దిశగా మరో ముందడుగుగా భావిస్తున్నారు.

## అర్బన్ చాలెంజ్ ఫండ్‌లో వరంగల్‌కు రూ.4,674 కోట్లు

- వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య
- కేంద్రం మంజూరుతో నగరాభివృద్ధికి భారీ ఊతం



**వరంగల్ ప్రతినిధి, మే 21,తరంగాలు** : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అర్బన్ చాలెంజ్ ఫండ్ ( యు సి ఎఫ్ ) కింద వరంగల్ నగరానికి రూ.4,674 కోట్ల భారీ నిధులు మంజూరైనట్లు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు.తెలంగాణకు ఆమోదమైన మూడు ప్రాజెక్టులకు మొత్తం రూ.5,681 కోట్లు కేటాయించగా, అందులో అత్యధిక భాగం వరంగల్‌కే దక్కడం రాష్ట్ర ప్రభుత్వ కృషికి నిదర్శనమని ఎంపీ పేర్కొన్నారు. ఈ నిధులతో నగరంలో డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, వరద నివారణ పనులు, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులు అమల్లోకి వస్తే వరంగల్ నగర రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, ప్రజలకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం వద్ద సమర్థవంతంగా ప్రతిపాదనలు ఉంచి ఈ నిధులు సాధించిందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. పట్టణాభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి ఫలితంగానే వరంగల్‌కు ఈ స్థాయి నిధులు లభించడం జరిగిందన్నారు. ప్రాజెక్టుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 50 శాతం నిధులు సమకూర్చనున్నాయని, మిగతా భాగం హడ్కో రుణాల ద్వారా సమీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. పనులు పూర్తయిన తర్వాత వరంగల్ ఆధునిక నగరంగా రూపుదిద్దుకోనుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.

# హార్దిక్ పాండ్యాకు షాక్ ఇచ్చిన బీసీసీఐ..

ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు గట్టి షాక్ తగిలింది. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో నిబంధనలను ఉల్లంఘించినందుకు గానూ భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 4 వికెట్ల తేడాతో ఓటమి చవిచూడటమే కాకుండా, కెప్టెన్ కూడా జరిమానా బారిన పడటంతో ముంబై జట్టుకు కోలుకోలేని దెబ్బ తగిలింది. బుధవారం రాత్రి కోల్‌కతాలోని ప్రసిద్ధ ఈడెన్ గార్డెన్స్ మైదానంలో కోల్‌కతా నైట్ రైడర్స్ , ముంబై ఇండియన్స్ జట్ల మధ్య ఉత్కంఠభరిత పోరు జరిగింది. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా మైదానంలో ప్రవర్తించిన తీరుపై బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆటగాళ్లు, సిబ్బంది కోసం రూపొందించిన ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని పాండ్యా ఉల్లంఘించినట్లు మ్యాచ్ రెఫరీ నిర్ధారించారు. వెన్నునొప్పి కారణంగా గత మూడు మ్యాచ్‌లకు దూరమైన హార్దిక్ పాండ్యా, ఈ మ్యాచ్‌తోనే మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టాడు. అయితే, పునరాగమనం చేసిన మొదటి మ్యాచ్‌లోనే ఆయన వివాదంలో చిక్కుకున్నాడు. ఐపీఎల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లోని ఆర్టికల్ 2.2 ప్రకారం.. "మ్యాచ్ జరుగుతున్న సమయంలో క్రికెట్ కిట్ లేదా దుస్తులు, మైదానంలోని పరికరాలు (వికెట్లు, బెయిల్స్ మొదలైనవి) లేదా స్టేడియంకు సంబంధించిన వస్తువులను దుర్వినియోగం చేయడం లేదా వాటిపై కోపం ప్రదర్శించడం" తీవ్రమైన నేరం. హార్దిక్ పాండ్యా ఈ నిబంధననే ఉల్లంఘించినట్లు తేలింది.కోల్‌కతా నైట్ రైడర్స్ ఇన్నింగ్స్ జరుగుతున్న సమయంలో, 10వ ఓవర్ నాల్గవ బంతి వేసిన తర్వాత ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సమయంలో బౌలింగ్ చేస్తున్న హార్దిక్ పాండ్యా, బంతి వేసి తిరిగి తన రన్-అప్ మార్క్ వైపు వెళ్తున్న క్రమంలో తీవ్ర అసహనానికి గురయ్యాడు. కోపంతో గట్టిగా వికెట్లపై ఉన్న




బెయిల్స్‌ను చేత్తో కిందకు పడేసాడు. ఆయన ప్రదర్శించిన ఈ దూకుడు ప్రవర్తన అటు అంపైర్లతో పాటు మ్యాచ్ అధికారుల దృష్టికి వెళ్లింది. మైదానంలో హార్దిక్ పాండ్యా అంతలా అసహనానికి లోనవడానికి ముంబై ఫీల్డర్ల నిర్లక్ష్యమే కారణమని స్పష్టమవుతోంది. ఆ ఓవర్‌కు ముందే.. పాండ్యా వేసిన బంతికి కేకేఆర్ బ్యాటర్ రోవ్‌మన్ పావెల్ ఇచ్చిన సులువైన క్యాచ్‌ను ముంబై ఫీల్డర్లు దీపక్ చాహర్, రాబిన్ మింజ్ వదిలేశారు. పావెల్ ఇచ్చిన టాప్-ఎడ్జ్ క్యాచ్‌ను అందుకోవడానికి వీరిద్దరిలో ఎవరూ చొరవ చూపకపోవడంతో, బంతి వారిద్దరి మధ్యలో బౌండరీ లైన్ దగ్గర పడింది. అప్పటికి పావెల్ కేవలం 14 పరుగుల (8 బంతుల్లో) వద్ద మాత్రమే ఉన్నాడు. ఈ సులువైన క్యాచ్ మిస్ అవ్వడం పాండ్యాకు తీవ్ర నిరాశను మిగిల్చింది. ఈ క్యాచ్ డ్రాప్ అయిన వెంటనే, మనీష్ పాండే వరుసగా రెండు ఫోర్లు కొట్టి హార్దిక్ పాండ్యా బౌలింగ్‌ను చీల్చిచెండాడాడు. అటు క్యాచ్ మిస్ అవ్వడం, ఇటు వరుసగా ఫోర్లు పడటంతో పాండ్యా తన నిరాశను, కోపాన్ని అణచుకోలేక వికెట్లపై చూపించాడు.


నిబంధనలను ఉల్లంఘించినందుకు గానూ హార్దిక్ పాండ్యాకు మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా విధిస్తూ బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు ఆయన క్రమశిక్షణా రికార్డులో ఒక డిమెరిట్ పాయింట్ కూడా చేర్చారు. ఐపీఎల్‌లో ఇటువంటి డిమెరిట్ పాయింట్లు పెరిగితే భవిష్యత్తులో మ్యాచ్‌ల నిషేధాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ముంబై నిర్దేశించిన 148 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కోల్‌కతా నైట్ రైడర్స్ మరో 6 బంతులు మిగిలి ఉండగానే, 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. క్యాచ్ డ్రాప్ వల్ల బతికిపోయిన రోవ్‌మన్ పావెల్ 30 బంతుల్లో 40 పరుగులు (4 ఫోర్లు, 2 సిక్సర్లు) చేసి ముంబై విజయావకాశాలను దెబ్బతీశాడు. మరోవైపు పిచ్‌పై అద్భుతంగా రాణించిన మనీష్ పాండే 33 బంతుల్లో 45 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును అందుకున్నాడు.కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఈ మ్యాచ్‌లో రెండు ఓవర్లు బౌలింగ్ చేసి వికెట్లేమీ పడగొట్టకుండా 13 పరుగులు ఇచ్చాడు. ఈ ఓటమితో ముంబై ఇండియన్స్ ఈ సీజన్‌లో 9వ ఓటమిని మూటగట్టుకుంది. ముంబై జట్టు ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుండి అధికారికంగా తప్పుకోగా, ఈ విజయంతో కోల్‌కతా నైట్ రైడర్స్ ప్లేఆఫ్స్ రేసులో తన ఆశలను సజీవంగా ఉంచుకుంది.

# చిరుకు కూతురుగా అనస్వర



చిత్రపరిశ్రమలో ఎప్పుడు ఎవరిని అదృష్టం వరిస్తుందో చెప్పడం చాలా కష్టం. కొంతమందికి వరుస విజయాలు అందుకున్నా కొన్నిసార్లు ఛాన్స్ లు రావు. మరికొంతమందికి ఒక్క సినిమా చేసినా మెగా ఛాన్స్ వచ్చేస్తోంది. తాజాగా మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ రెండో కేటగిరిలో ఉందని చెప్పొచ్చు. చిన్న చిన్న పాత్రలు చేస్తూ కెరీర్ ను ప్రారంభించిన ఈ బ్యూటీ ప్రస్తుతం స్టార్ హీరోయిన్ గా కొనసాగుతోంది.ఛాంపియన్ సినిమాతో అనస్వర తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైంది. రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి మిక్స్డ్ టాక్ ను అందుకుంది. సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయినా అనస్వర న్యాచురల్ యాక్టింగ్ కి తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అమ్మడికి టాలీవుడ్ లో మంచి భవిష్యత్ ఉంటుందని జోస్యం కూడా చెప్పారు. ఇప్పుడు ఆ జోస్యం నిజమైంది. ఈ చిన్నది తన రెండో సినిమానే మెగాస్టార్ చిరంజీవితో చేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి- బాబీ కొల్లి కాంబోలో వస్తోన్న చిత్రం మెగా 158. కెవిఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రం తాజాగా పూజా కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. ఈ ప్రారంభోత్సవంలో పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం విశేషం. చిరంజీవిపై చిత్రీకరించిన ప్రారంభ సన్నివేశానికి పవన్ కళ్యాణ్ క్లాప్ కొట్టారు. ఇక ఈ చిత్రంలో అనస్వర ఒక కీలక పాత్రలో నటించబోతోంది. చిరుకు కూతురిగా ఆమె నటిస్తోందని తెలుస్తోంది. మెగాస్టార్ సినిమాలో ఒక చిన్న పాత్ర చేసినా అది ఈ తరం నటీనటులకు అచీవ్ మెంట్ అని చెప్పొచ్చు. ఎన్నోఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్న హీరోయిన్లకు రాని మెగా ఛాన్స్ రెండో సినిమాకే ఈ మలయాళ బ్యూటీకి దక్కడం నిజంగా ఆమె అదృష్టమని నెటిజన్స్ అంటున్నారు. ఏది ఏమైనా అనస్వర నక్కతోక తొక్కింది అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.


# ఉప్పెనను మించిన ట్విస్ట్ ఉంటుంది





రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న చిత్రం 'పెద్ది'. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచారంలో భాగంగా బుచ్చిబాబు, రామ్ చరణ్ కార్ డ్రైవ్ చేస్తూ ఇంటర్వ్యూ నిర్వహించారు. 'మీకు ఇష్టమైన ఎపిసోడ్ ఏది?' అని దర్శకుడు అడగ్గా.. 'దిల్లీ ఎపిసోడ్ చాలా బాగుంటుంది. సినిమాలో నాకు ఇష్టమైన పార్ట్ అది. 'పెద్ది' మొత్తంలో ఎక్కువ మలుపులు ఉండేది ఆ ఎపిసోడ్‌లోనే కదా.. ఉప్పెనలో ట్విస్ట్ కంటే 100రెట్లు ఎక్కువ ఉంటుంది ఆ ఎపిసోడ్ అని చెప్పారు.

# బాబీ డియోల్ బందర్ మూవీ

బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ బందర్ . 'యానిమల్' సినిమాతో గ్లోబల్ స్థాయిలో తన పవర్‌ఫుల్ నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్, మరోసారి అంతకు మించిన ఇంటెన్స్ రోల్‌లో ఈ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. బాబీ డియోల్ ఈ సినిమాలో ఓ రాక్ స్టార్‌గా, విలాసవంతమైన జీవితాన్ని గడిపే 'ప్లేబాయ్' పాత్రలో కనిపిస్తున్నాడని తెలుస్తుంది. అయితే, అంతా సాఫీగా సాగిపోతున్న సమయంలో అతను అనుకోకుండా జైలు పాలు కావాల్సి వస్తుంది. అసలు బాబీ జైలుకు ఎందుకు వెళ్ళాడు? అతనిపై కేసు పెట్టిన ఆ యువతి ఎవరు? అనే ఆసక్తికర అంశాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇక ఈ చిత్రంలో బాబీ డియోల్‌తో పాటు సన్యా మల్హోత్రా, సబా ఆజాద్ మరియు సప్నా పబ్బి కీలక పాత్రల్లో మెరుస్తున్నారు. ఈ సినిమాకు అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహిస్తుండగా.. నిఖిల్ ద్వివేది మరియు అనురాగ్ కశ్యప్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అన్ని హంగులతో, హై వోల్టేజ్ డ్రామాతో రూపొందుతున్న ఈ చిత్రం 2026, జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. బాబీ డియోల్ కొత్త మేకోవర్ చూస్తుంటే ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచడం ఖాయంగా కనిపిస్తోంది..




# సారా టెండూల్కర్‌కు అవమానం



సెలబ్రిటీలను కొందరు ప్రశాంతంగా ఉంచడం లేదు. నిత్యం ఏదో ఒక వివాదం సృష్టిస్తున్నారు. తాజాగా క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆమెను బాడీ షేమింగ్ చేస్తూ ఫొటోలు, వీడియోలు పోస్టు చేయడం తీవ్ర దుమారం రేపింది. అంతేకాకుండా ఆమె వదినపై కూడా తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో అతడిపై సారాతోపాటు నెటిజన్లు విరుచుకుపడుతున్నారు. ఈ వ్యవహారంపై సారా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసహ్యంగా మాట్లాడుతున్నారని మండిపడుతూ వెంటనే డిలీట్ చేయాలని కోరారు.క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ ముంబైలో నివసిస్తున్నారు. సచిన్ కుమార్తె కావడంతోపాటు ఆమె నిత్యం సోషల్ మీడియాలో తన ఫొటోలు, తనకు సంబంధించిన విశేషాలు పంచుకుంటుండడంతో ఆమెకు అభిమానులు పెరుగుతున్నారు. ఆమె సెలబ్రిటీ స్థాయి గుర్తింపు పొందడంతో ఎక్కడకు వెళ్లినా సారా టెండూల్కర్‌ను చుట్టుముడుతున్నారు. ఈ క్రమంలో ముంబై ఎయిర్‌పోర్టుకు తన వదినతో కలిసి సారా టెండూల్కర్ వెళ్లిన సమయంలో అక్కడ ఉన్న కొందరు జర్నలిస్టులు ఫొటోలు, వీడియోలు తీశారు. అవి తీసిన వ్యక్తి సోషల్ మీడియాలో పంచుకుంటూ సారా టెండూల్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆమెపై బాడీ షేమింగ్‌కు పాల్పడ్డారు. 'మీరు చాలా అసహ్యంగా ప్రవర్తిస్తున్నారు. ఇది జర్నలిజం కాదు. మమ్మల్ని ప్రశాంతంగా వదిలేయాలి' అని సారా టెండూల్కర్ విజ్ఞప్తి చేశారు. సారా టెండూల్కర్ స్పందించడంతో వెంటనే ఆ వ్యక్తి వీడియోను సోషల్ మీడియా నుంచి తొలగించారు. పోస్టును తొలగించిన వ్యక్తిని సారా టెండూల్కర్ అంతటితో వదిలేయకుండా.. 'మీ పోస్ట్‌ను డిలీట్ చేసి ఉండొచ్చు. కానీ మీలోని అసహ్యకరమైన ఆలోచనా విధానాన్ని ఏమాత్రం మారదు' అని బుద్ధి చెప్పారు. సచిన్ కుమారుడు అర్జున్ టెండూల్కర్‌కు మార్చి 5వ తేదీన సానియా చంధోక్‌తో వివాహమైన విషయం తెలిసిందే. ఎయిర్‌పోర్టులో వదిన సానియాతో కలిసి వెళ్తుండగా సదరు జర్నలిస్టు (పాపరాజీ) వీడియో తీసి పోస్టు చేయడం దుమారం రేపింది. ఇది ఇంతటితో ఆగే అంశం కాదని.. ఆ జర్నలిస్టుపై సారా టెండూల్కర్ కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. అతడి నుంచి క్షమాపణ అడగడమే కాకుండా అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తారని సమాచారం. ఇది ఇలా ఉంటే 28 ఏళ్ల సారా టెండూల్కర్ ఇంకా వివాహం చేసుకోలేదు. ప్రస్తుతానికి తండ్రి స్థాపించిన ఫౌండేషన్‌తోపాటు పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఓ కొత్త వ్యాపారం ప్రారంభించిన విషయం తెలిసిందే.

# ప్లేఆఫ్స్ రేసులో రాజస్థాన్ రాయల్స్



ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా సాగుతున్న సమయంలో రాజస్థాన్ రాయల్స్ ముందడుగు వేసింది. రేసులో కొనసాగాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో రాజస్థాన్ అద్భుతంగా ఆడి లక్నో సూపర్ జియాంట్స్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో ప్లేఆఫ్స్ రేసులో ఇంకా తానున్నానని రాజస్థాన్ ప్రకటించగా.. 9వ ఓటమితో లక్నో పాయింట్ల పట్టికలో తన అట్టడుగు స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. వైభవ్ సూర్యవంశీ భారీ ఇన్నింగ్స్‌తో రాజస్థాన్ మ్యాచ్‌ను సొంతం చేసుకుంది.లక్నో విధించిన 221 లక్ష్యాన్ని 7 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్ ఛేదించింది. బాల క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి భారీ స్కోర్ నమోదు చేశాడు. అర్ధ సెంచరీ వరకు నిలకడగా ఆడి అనంతరం రెచ్చిపోయాడు. బ్యాట్‌తో బీభత్సం సృష్టించి 38 బంతుల్లో 93 పరుగులు చేశాడు. ఏడు ఫోర్లు కొట్టగా.. పది సిక్సర్లతో గ్రౌండ్‌లో ప్రేక్షకులకు పసందైన విందు అందించాడు. ఎక్కడా కూడా తగ్గకుండా ఆడుతూ జట్టు విజయానికి మార్గం వేశాడు. సెంచరీ పూర్తి చేసి ఆటను ముగిస్తాడనుకుంటే కుదరలేదు. కెప్టెన్ యశస్వి జైస్వాల్ 23 బంతుల్లో 43 పరుగులు చేసి సత్తా చాటగా.. ధ్రువ్ జురేల్ మరో అద్భుత ప్రదర్శన చేసి అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. 38 బంతుల్లో 53 పరుగులు చేసి మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు బాదాడు. ప్రిటోరియస్ (7), డొనవన్ ఫెరెరా (16) విజయానికి కావాల్సిన పరుగులు చేశారు. ప్రత్యర్థి ప్లేఆఫ్స్ కలను దెబ్బతీసేందుకు లక్నో సూపర్ జియాంట్స్ బౌలర్లు ఏమాత్రం శ్రమించలేదు. ఆకాశ్ సింగ్, మొహిసిన్ ఖాన్ ఒక్కో వికెట్ పరిమితమవగా.. మిగతా బౌలర్లు దారుణంగా విఫలమయ్యారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జియాంట్స్ నిర్ణీత 20 ఓవర్లకు ఐదు వికెట్లు కోల్పోయి 220 పరుగులు చేసింది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలనే కసితో మిచెల్ మార్ష్ అద్భుతంగా ఆడి విధ్వంసం సృష్టించాడు. 57 బంతుల్లో 96 పరుగులు చేసి కొద్దిలో సెంచరీని మిస్సయ్యాడు. 11 ఫోర్లు, ఐదు సిక్సర్లతో దుమ్మురేపాడు. ఏమాత్రం బెరుకు లేకుండా పవర్‌ప్లే నుంచే దూకుడు ప్రారంభించగా.. అతడికి జోష్ ఇంగ్లిష్ జత కలిశాడు. 29 బంతుల్లో ఇంగ్లిష్ 60 పరుగులు చేసి సత్తా చాటాడు.